విలేకరులు కావలెను
పెన్ సత్తా తెలుగు దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.
ఫోన్ నెం : 9885315759

RNI:APTEL/2023/87729
పెన్ సత్తా
ప్రశ్నించడం అందరి హక్కు...
PEN SATTA Telugu Daily



సంపుటి : 3 సంచిక : 324 ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ గురువారం 16 ఏప్రిల్ 2026 పేజీలు : 08 వెల : 03
Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool

# పేదల కడుపు నిండితేనే నిజమైన అభివృద్ధి

**అందుకే అన్నార్తులకు అన్న క్యాంటీన్లను అందుబాటులోకి తెచ్చాం**
**ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో మరో 62 ఏర్పాటు చేశాం**
**పంచారామ క్షేత్రం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు**





: 'పేదల కడుపు నిండితేనే నిజమైన అభివృద్ధి అని నేను నమ్ముతాను. అందుకే వారి ఆకలి తీర్చడానికి మా ప్రభుత్వం అన్న క్యాంటీన్లను అందుబాటులోకి తెచ్చింది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. పల్నాడు జిల్లాలోని పంచారామ క్షేత్రం అమరావతిలో బుధవారం అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన సీఎం.. పేదలతో కలిసి భోజనం చేస్తూ వారి బాగోగులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 'సంక్షేమం తెదేపా సిద్ధాంతంలోనే ఉంది. నాటి రెండు రూపాయలకే కిలో బియ్యం నుంచి నేటి అన్న క్యాంటీన్ల వరకు ఆహార భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. ఈ రోజు గ్రామీణ ప్రాంతాల్లో కొత్తగా 62 అన్న క్యాంటీన్లు అందుబాటులోకి తీసుకొచ్చాం.

- మిగతా2లో

## టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేశ్..

**కమిటీలలో సామాన్యులకు పెద్దపీట**

- టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేశ్ నియామకం
- పొలిట్‌బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీలను ప్రకటించిన టీడీపీ
- కమిటీల కూర్పులో బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట
- పొలిట్‌బ్యూరోలో సామాన్య కార్యకర్తలకు చోటు కల్పించిన అధిష్ఠానం
- మహిళలకు, యువతకు ప్రాధాన్యతనిస్తూ నూతన కమిటీల ఏర్పాటు



తెలుగుదేశం పార్టీలో నూతన నాయకత్వానికి, కొత్త సమీకరణాలకు అధిష్ఠానం శ్రీకారం చుట్టింది. పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా పొలిట్ బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీలను ప్రకటించింది. ఈ పునర్వ్యవస్థీకరణలో అత్యంత ముఖ్యమైన నిర్ణయంగా, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏపీ మంత్రి నారా లోకేశ్‌ను నియమించారు. ఈ మేరకు టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. సీనియర్ల అనుభవానికి, యువత ఉత్సాహానికి సమ ప్రాధాన్యం ఇస్తూ, సామాజిక కోణంలో కమిటీలను కూర్పు చేసినట్లు ఆయన తెలిపారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు,

- మిగతా2లో



## నా కారునే తనిఖీ చేస్తారా?

**కేంద్ర బలగాలపై మమత ఫైర్**

- తన కారును కేంద్ర బలగాలు తనిఖీ చేసేందుకు ప్రయత్నించాయని మమత ఆరోపణ
- టీఎంసీ నేతల వాహనాలనే ఎందుకు తనిఖీ చేస్తున్నారని ఎన్నికల సంఘంపై ఆగ్రహం
- ప్రధాని, హోంమంత్రి కార్లను కూడా తనిఖీ చేస్తారా అని సూటి ప్రశ్న
- కేంద్ర మంత్రులు డబ్బులు పంచుతున్నారని, ఈసీ చర్యలు తీసుకోవాలని డిమాండ్
- కేంద్ర బలగాల వాహనాల్లో డబ్బు వస్తోందని సంచలన వ్యాఖ్యలు

- మిగతా2లో



## 29 శాఖలు తన వద్దే..

**బిహార్ సీఎంగా సమ్రాట్ ప్రమాణం**

పట్నా: బిహార్‌లో సమ్రాట్ చౌధరీ నేతృత్వంలో బుధవారం భాజపా ప్రభుత్వం కొలువుదీరింది. బిహార్ 24వ ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ ప్రమాణ స్వీకారం చేశారు. లోక్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో చౌధరీతో గవర్నర్ సయ్యద్ అతా హస్నైన్ ప్రమాణం చేయించారు. జేడీ(యూ) అధ్యక్షుడు నితీశ్ కుమార్, కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, చిరాగ్ పాశ్వాన్‌లతో సహా పలువురు ప్రముఖులు

- మిగతా2లో



# 'చెవిలో పువ్వు'ను జగనే నమ్మట్లేదు

**'మద్యం'లో రూ.600 కోట్లు దిగమింగారు**
**చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డిపై మంత్రి నారా లోకేశ్ ధ్వజం**
**కార్యకర్తల సమావేశంలో వ్యాఖ్యలు**

"చంద్రగిరి 'చెవిలో పువ్వు'గా పేరొందిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డిని వైకాపా అధినేత జగనే నమ్మట్లేదు. ఆయన చేతివాటం జగన్‌కు స్పష్టంగా అర్థమైంది. మద్యం కుంభకోణంలో రూ.600 కోట్లు కొల్లగొట్టడంతోపాటు ఏడుకొండల స్వామివారి లడ్డూలు, వస్త్రాలూ అమ్ముకున్న చరిత్ర ఆయనది. అలాంటి అవినీతిపరుడి నుంచి చంద్రగిరి ప్రజలకు ఎట్టకేలకు విముక్తి లభించింది" అని రాష్ట్ర మంత్రి లోకేశ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా చంద్రగిరి నియోజకవర్గ తెదేపా కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఆయనకు నాయకులు, కార్యకర్తలు పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని

- మిగతా2లో

## దక్షిణాదికి ఎలాంటి నష్టం జరగదు

- జనాభాతో సంబంధం లేకుండా లోక్‌సభ సీట్లు 50% పెంపు!
- అన్ని రాష్ట్రాల్లోనూ వర్తింపు
- కూటమి నేతలకు స్పష్టం చేసిన కేంద్ర మంత్రులు
- ముఖ్యమంత్రి చంద్రబాబుతో పవన్ కల్యాణ్, మాధవ్, పల్లా భేటీ
- కేంద్ర మంత్రులకు ఫోన్.. సందేహాల నివృత్తి

- మిగతా2లో






## దేవుడు అన్నీ చూస్తున్నాడు..

- కళ్లు మూసి తెరిచేలోగా మళ్లీ మన ప్రభుత్వమన్న జగన్
- కూటమి పాలనలో మత్స్యకారుల పొట్ట కొడుతున్నారని విమర్శ
- జువ్వలదిన్నె నుంచి మత్స్యకారులను తరిమేసే కుట్ర జరుగుతోందని ఆరోపణ
- తమ హయాంలో రూ.26 వేల కోట్లతో పోర్టులు, హార్బర్లు నిర్మించామని వెల్లడి
- అధికారంలోకి రాగానే మత్స్యకారుల హక్కులు కాపాడతామని హామీ

- మిగతా2లో

# మత్స్యకారుల ప్రాణాలు తీసిన రక్తచరిత్ర జగన్‌రెడ్డిది

**కనీస సౌకర్యాలు కల్పించకుండా జువ్వలదిన్నె హార్బర్‌ను ప్రారంభించి.. వంచించారు**
**మా ప్రాంతానికి రావద్దని మత్స్యకారులు చెప్పినా జువ్వలదిన్నె వచ్చారు**
**దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ధ్వజం**



మత్స్యకారుల కడుపు కొట్టి, వారి ప్రాణాలు తీసిన రక్తచరిత్ర వైకాపా అధినేత జగన్‌మోహన్‌రెడ్డిదని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ధ్వజమెత్తారు. ఇప్పుడు రాజకీయ అలజడి సృష్టించి, మత్స్యకారుల అభివృద్ధిని అడ్డుకుంటూ లాభం పొందాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ఎన్నికలకు ముందు అసంపూర్తిగా ఉన్న జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను

- మిగతా2లో

## డబుల్ ధమాకాపై ఉత్కంఠ

- దశాబ్దాల నాటి మహిళా రిజర్వేషన్ల కలకు తుదిరూపం
- నియోజకవర్గాల పునర్విభజనకు చరిత్రాత్మక అడుగు
- నేడు లోక్‌సభ ముందుకు మూడు ప్రధాన బిల్లులు
- రాజ్యాంగ సవరణ బిల్లుపైనే పీటముడి
- మూడింట రెండొంతుల మెజారిటీ సాధ్యమయ్యేనా?
- డీలిమిటేషన్‌పై మద్దతుకు ప్రతిపక్షాల ససేమిరా
- మహిళా రిజర్వేషన్లకు సంపూర్ణ మద్దతు ప్రకటన
- అన్ని రాష్ట్రాల్లో 50% సీట్ల పెంపు ఉంటుందన్న ప్రభుత్వం
- ఎవరికీ అన్యాయం జరగదని భరోసా

- మిగతా2లో



## యుద్ధానికి త్వరలో ముగింపు

- అందుకు చేరువగా ఉన్నాం
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు
- రెండో విడత చర్చలకు మధ్యవర్తుల ప్రయత్నాలు
- టెహ్రాన్‌లో మునీర్ బృందం

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. యుద్ధం త్వరలోనే ముగుస్తుందని.. అందుకు అత్యంత చేరువగా ఉన్నామని పేర్కొన్నారు. తమతో ఒప్పందం కుదుర్చుకునేందుకు ఇరాన్ తీవ్రంగా ప్రయత్నిస్తోందనీ చెప్పారు. ఇక అమెరికా–ఇరాన్ మధ్య రెండో విడత చర్చల ఏర్పాటుకు మధ్యవర్తుల ప్రయత్నాలు జోరుగా సాగుతున్నాయి.

- మిగతా2లో



# పేదల కడుపు నిండితేనే నిజమైన అభివృద్ధి

- మొదటి పేజి తరువాయి

ఇప్పటికే పట్టణాల్లో 204 ఉన్నాయి. త్వరలో మరో ఐదు అందుబాటులోకి వస్తాయి. గడిచిన 21 నెలల్లో అన్న క్యాంటీన్లలో 8.80 కోట్ల భోజనాలు చేశారు. ఇందుకోసం రూ.243 కోట్ల మేర ఖర్చు చేశాం' అని వివరించారు.

**రాజకీయ పార్టీగా ఉండే అర్హత వైకాపాకు లేదు**

'గత పాలకులు అన్నపూర్ణ వంటి అన్న క్యాంటీన్లపైనా దాడులు చేశారు. పేదల కడుపులు నింపుతున్న పథకాన్ని నిలిపివేశారు. వైకాపాకు కావాల్సింది విధ్వంసం, హింస, కూల్చడం, నరకడం, నాశనం చేయడమే. ఏ రాజకీయ పార్టీ అయినా ప్రజలకు ఏం చేస్తామో చెబుతుంది. కానీ, వైకాపా మాత్రం రప్పా రప్పా చేస్తాం.. 2029లో విధ్వంసం చూపిస్తాం అంటూ బెదిరింపులకు పాల్పడుతోంది. వైకాపాకు రాజకీయ పార్టీగా ఉండే అర్హత లేదు' అని మండిపడ్డారు.

**టోకెన్ తీసుకుని.. వరుసలో నిల్చొని..**

అమరావతిలో హెలిప్యాడ్ నుంచి అన్న క్యాంటీన్ వరకు సుమారు 1.4 కిలోమీటర్ల దూరం కారులో నుంచి చంద్రబాబు ప్రజలకు అభివాదం చేసుకుంటూ ముందుకు సాగారు. ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తదితరులతో కలిసి అన్న క్యాంటీన్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

తరువాత పారిశుద్ధ్య కార్మికులతో కలిసి అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు. మొదట వారికి చంద్రబాబు స్వయంగా వడ్డించారు. అనంతరం రూ.5 చెల్లించి టోకెన్ తీసుకుని, వరుసలో నిల్చొని.. ప్లేటులో భోజనం పెట్టించుకుని పారిశుద్ధ్య కార్మికులు, ఆటోడ్రైవర్లు, దినసరి కూలీలతో కలిసి తిన్నారు. భోజనం చేస్తూనే వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు.

# దక్షిణాదికి ఎలాంటి నష్టం జరగదు

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదని, జనాభా సంఖ్యతో సంబంధం లేకుండా అన్ని రాష్ట్రాల్లో 50 శాతం చొప్పున సీట్లు పెరుగుతాయని కేంద్ర మంత్రులు స్పష్టం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో బుధవారం సాయంత్రం కూటమి పార్టీల నేతల సమావేశం జరిగింది. చంద్రబాబుతో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు సమావేశమయ్యారు. సుమారు రెండున్నర గంటలపాటు జరిగిన ఈ భేటీలో ఆ రెండు అంశాలకు సంబంధించిన ముసాయిదా బిల్లుల్లో పొందుపరిచిన అంశాలపై చర్చించారు. లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్యను 50 శాతం పెంచుతామని మాత్రమే బిల్లులో ఉందని, దాని వల్ల జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని కొన్ని రాజకీయ పార్టీలు లేవనెత్తుతున్న సందేహాలపై ప్రధానంగా చర్చ జరిగింది. ఆ సందేహాల్ని నివృత్తి చేసుకునేందుకు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు, న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్‌తో పాటు, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, రామ్మోహన్‌నాయుడితో ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడారు. జనాభాతో సంబంధం లేకుండా ప్రతి రాష్ట్రంలో ఇప్పుడున్న లోక్‌సభ స్థానాలు 50 శాతం పెరుగుతాయని, అదే విషయాన్ని పునర్విభజన బిల్లులో కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా పేర్కొంటుందని వారు స్పష్టతనిచ్చారు. దాంతో సంతృప్తి చెందిన కూటమి పార్టీల నేతలు ఆ బిల్లును కలిసికట్టుగా స్వాగతించాలని నిర్ణయించారు. కొందరు కావాలనే ఆ బిల్లుపై దుష్ప్రచారం చేస్తున్నారన్న అభిప్రాయం సమావేశంలో వ్యక్తమైంది.

**అసెంబ్లీ స్థానాల పెంపుపై అప్పుడే స్పష్టత**

జనాభాతో సంబంధం లేకుండా ప్రతి రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలు 50 శాతం పెంచినప్పుడు ఒక లోక్‌సభ స్థానం పరిధిలోని సగటు జనాభాకు సంబంధించి రాష్ట్రానికి రాష్ట్రానికి మధ్య చాలా వ్యత్యాసం ఉండొచ్చని చర్చకు వచ్చింది. ఈశాన్య రాష్ట్రాల్లో ఒక్కో లోక్‌సభ స్థానం పరిధిలో సగటు జనాభా చాలా తక్కువ ఉంటే, కేరళ వంటి అధిక జనాభా కలిగిన రాష్ట్రాలో 20 లక్షల వరకు ఉంటుందన్న అభిప్రాయం వ్యక్తమైంది. ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో సగటు జనాభా సుమారు 13 లక్షల వరకు ఉంటుందన్న చర్చ జరిగింది. అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య కూడా 50 శాతం పెంచే అంశాన్ని పునర్విభజన ముసాయిదా బిల్లులో ప్రస్తావించకపోవడంపై కేంద్ర మంత్రులతో కూటమి నేతలు మాట్లాడారు. ఆ అంశం ముసాయిదాలో ప్రస్తావించకపోయినా, పార్లమెంటులో చర్చ సందర్భంగా దానిపై స్పష్టతనిస్తామని, కానిపక్షంలో అసెంబ్లీ సీట్లు 50 శాతం పెంచే అధికారాన్ని పునర్విభజన కమిటీకే ఇస్తామని కేంద్ర మంత్రులు స్పష్టం చేసినట్టు తెలిసింది.

# డబుల్ ధమాకాపై ఉత్కంఠ

రాజకీయ డబుల్ ధమాకాకు రంగం సిద్ధమైంది. దశాబ్దాల కల అయిన చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లకు తుది రూపం ఇచ్చేందుకు, డీలిమిటేషన్ ద్వారా నియోజకవర్గాలను పెంచేందుకు, పునర్విభజించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కసరత్తు చరిత్రాత్మక ఘట్టానికి చేరుకుంది. 2029 సార్వత్రిక ఎన్నికల నుంచి మహిళా రిజర్వేషన్లను అమల్లోకి తేవడానికి వీలుగా కేంద్రం తీసుకొస్తున్న 3 బిల్లులు గురువారం ఉదయం 11 గంటలకు లోక్‌సభా ప్రవేశం చేయనున్నాయి. ఇందులో లోక్‌సభ సీట్లను 550 నుంచి గరిష్ఠంగా 850కి పెంచడంతోపాటు 2011 జనాభా లెక్కల ప్రకారమే దేశంలో డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టే 131వ రాజ్యాంగ సవరణ బిల్లు, లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనకు అవసరమైన డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటుకు సంబంధించిన మరో బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాల పునర్విభజనకు అవకాశం కల్పించే ఇంకో బిల్లు ఉన్నాయి. ఈ మూడింటిపై ఒక్కో సభలో 18 గంటలపాటు చర్చకు అవకాశం కల్పిస్తున్నారు. ఇందులో ఒకటి రాజ్యాంగ సవరణ బిల్లు. మిగతా రెండూ చట్టపరమైన బిల్లులు. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే మూడింట రెండొంతుల మెజారిటీ కావాలి. మిగతా రెండింటికీ సాధారణ మెజారిటీ సరిపోతుంది. డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని చెబుతున్న ఇండియా కూటమి ఆ బిల్లుకు వ్యతిరేకంగా ఓటేస్తామని తెగేసి చెప్పడంతో రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదంపై ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుతం లోక్‌సభలో ఉన్న 540 మంది సభ్యుల్లో 2/3వ వంతు మెజారిటీతో రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే 360 మంది సభ్యుల మద్దతు అవసరం. అధికారిక ఎన్డీయే కూటమికి 292 మంది సభ్యుల మద్దతు ఉంది. మరో 68 మంది మద్దతు అవసరం. అది ఎలా సాధిస్తుందన్న ప్రశ్న ఉదయిస్తోంది. సభకు హాజరైన సభ్యుల్లో 2/3వ వంతు మెజారిటీ సాధిస్తే సరిపోతుంది. ఒకవేళ ప్రతిపక్ష పార్టీలకు చెందిన సభ్యులు ఎక్కువ మంది గైర్హాజరైతే ఆ మేరకు అధికార పక్షం బలం పెరిగినట్లవుతుంది. డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు చేసే బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాల పునర్విభజనకు అవకాశం కల్పించే బిల్లులను ఒకేసారి పరిశీలించి, ఆమోదించేలా లోక్‌సభ నిబంధన 66లోని ప్రొవైజోను సస్పెండు చేసి అనుమతించాలని కోరుతూ కేంద్ర మంత్రి తీర్మానం ప్రవేశపెట్టనున్నారు. ఈ బిల్లులు రాజ్యాంగ సవరణ బిల్లుతో ముడిపడి ఉన్నందున అనుమతించాలని అందులో కోరారు.

ఇండియా కూటమి సమావేశానంతరం విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే. చిత్రంలో డీఎంకే నేత టి.ఆర్.బాలు, కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ తదితరులు

విపక్షాల హెచ్చరికతో..ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో బుధవారం సాయంత్రం సమావేశమైన 21 ప్రతిపక్ష పార్టీలు తాము మహిళా రిజర్వేషన్లకు సంపూర్ణ మద్దతిస్తామని, అయితే కేంద్రం ప్రతిపాదించిన నియోజకవర్గాల పునర్విభజనను వ్యతిరేకిస్తామని ప్రకటించాయి. దీనికి బదులు ఇప్పుడున్న 543 లోక్‌సభ సీట్ల ఆధారంగానే 2029లో మహిళా రిజర్వేషన్లను అమల్లోకి తేవాలని డిమాండు చేశాయి. నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణ, ఈశాన్య, వాయవ్య, చిన్న రాష్ట్రాలు భయంకరంగా నష్టపోతాయి కాబట్టి దాన్ని తాము ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని రాహుల్ గాంధీ ప్రత్యేకంగా ప్రకటించారు. ఇలాంటి సమయంలో ప్రభుత్వం ప్రతిపక్షాల మద్దతు కూడగట్టి రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదానికి అవసరమైన 2/3వ వంతు మెజారిటీ కూడగట్టడం కష్టంగా కనిపిస్తోంది. అయితే ప్రధాని నరేంద్ర మోదీ మాత్రం.. ఈ బిల్లులను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ముందుకెళ్తున్నారు. అనుకున్న మెజారిటీతో మూడు బిల్లులూ సభామోదం పొందడం ఖాయమని అధికార కూటమి ధీమా వ్యక్తం చేస్తోంది. ఈ బిల్లులను వ్యతిరేకిస్తే మహిళా రిజర్వేషన్లను వ్యతిరేకించిన అపకీర్తి ప్రతిపక్షాలకే వెళ్తుందని భాజపా నాయకులు పేర్కొంటున్నారు. బిల్లులను పార్లమెంటులో ఆమోదింపజేసి వెంటనే నియోజకవర్గాల పునర్విభజన కమిషన్ ఏర్పాటు చేసి ఎట్టి పరిస్థితుల్లోనూ 2029 సార్వత్రిక ఎన్నికల్లోనే మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలన్న పట్టుదలతో ఉన్న ప్రధాని.. గత కొన్ని రోజులుగా ఈ అంశాన్ని ఒక ఉద్యమంలా ప్రజల ముందుకు తీసుకెళ్తున్నారు. ఎన్డీయేలో రెండో అతి పెద్ద భాగస్వామి అయిన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు బిల్లులను సమర్థిస్తూ అన్ని పార్టీలకు లేఖలు రాయడంతో పాటు మద్దతివ్వాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు ఇండియా కూటమి ముఖ్యమంత్రులు స్టాలిన్, రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వ చర్యను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. నీ మహిళా రిజర్వేషన్ల అమలు విషయంలో అన్ని పార్టీలూ ఏకాభిప్రాయంతో ఉన్నప్పటికీ నియోజకవర్గాల పునర్విభజన ఎలా చేస్తారన్న దానిపైనే ప్రతిపక్షాలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. ఎవరికీ నష్టం లేకుండా అన్ని రాష్ట్రాల్లోని సీట్లను 50% పెంచుతామని, దానివల్ల ప్రాంతాల మధ్య సమతౌల్యం దెబ్బతినకుండా యథాతథంగా కొనసాగుతుందని కేంద్ర ప్రభుత్వం భరోసా ఇస్తోంది. బిల్లులపై సభలో చర్చ జరిగే సమయంలో దీనిపై స్పష్టత ఇవ్వనున్నట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. అందువల్ల దక్షిణాది రాష్ట్రాలూ దీన్ని వ్యతిరేకించే అవకాశం ఉండదని పేర్కొంటున్నాయి.

# మత్స్యకారుల ప్రాణాలు తీసిన రక్తచరిత్ర జగన్‌రెడ్డిది

- మొదటి పేజి తరువాయి

రాజకీయ లబ్ధి కోసం జాతికి అంకితం చేసినట్టు ప్రకటించి, మత్స్యకారుల్ని వంచించారని మండిపడ్డారు. నీటి సదుపాయం, విద్యుత్తు, గోదాములు ఇవేమీ లేకుండానే పూర్తయినట్టు షో చేశారని దుయ్యబట్టారు. రామాయపట్నం పోర్ట్ వంటి కీలక ప్రాజెక్టుల్ని కూడా కేవలం శిలాఫలకాలకే పరిమితం చేశారని, కూటమి ప్రభుత్వం వాటిని పూర్తి చేయడానికి కృషి చేస్తోందని వెల్లడించారు. వెలిగొండ మొదలు హంద్రీనీవా ప్రాజెక్టు వరకూ వేటినీ పూర్తి చేయకుండానే పారంభించినట్టు ప్రకటించిన ఘనత కూడా జగన్‌రెడ్డిదని మండిపడ్డారు. భూసేకరణ, నిధుల కేటాయింపు లేకుండా అనేక ప్రాజెక్టుల్ని గాలికొదిలేశారన్నారు. తమ ప్రాంతానికి రావద్దంటూ మత్స్యకారులు తిరస్కరించినా జగన్ ఏ ముఖం పెట్టుకొని జువ్వలదిన్నె వెళ్లారని ఆక్షేపించారు.

అక్కడ ప్రజాసమస్యలు చర్చించకుండా, పూర్తి రాజకీయ ధోరణితో జగన్ నిందారోపణలు చేశారని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. 2011లో శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలం కాకరాపల్లిలో మత్స్యకారుల మీద కాల్పులు జరిపిన ఘటనలో పలువురు మత్స్యకారులు మృతి చెందడానికి... జగన్ ధనదాహమే కారణమని దుయ్యబడుతూ నాటి కాల్పుల చిత్రాన్ని ప్రదర్శించారు.

**సాగర్ డిఫెన్స్‌పై తప్పుడు ఆరోపణలు**

జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేక జగన్ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆనం మండిపడ్డారు. "హార్బర్‌ను పూర్తిగా ప్రైవేటుకు అప్పగించేశారంటూ జగన్ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. ఇందులో కేవలం ఏడెకరాలు మాత్రమే సాగర్ డిఫెన్స్ టెక్నాలజీ సంస్థకు ప్రభుత్వం ఇచ్చింది. దీనివల్ల మత్స్యకారులకు డ్రోన్ సర్వేలు, శాటిలైట్ టెక్నాలజీ, సముద్ర భద్రత, చేపల వనరుల అంచనా వంటి ఆధునిక సదుపాయాలు అందుతాయి. మత్స్యకారుల ఆదాయం పెరుగుతుంది. స్థానిక యువతకు ఉద్యోగాలు వస్తాయి. సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం మత్స్యకారుల భవిష్యత్తు కోసం పనిచేస్తోంది" అని ఆనం అన్నారు.

**స్థాయికి మించి జగన్ మాట్లాడారు**

"కనీసం అసెంబ్లీకి కూడా రాని జగన్... చంద్రబాబుకు వార్నింగ్‌లు ఇవ్వడం విడ్డూరం. ఆయన తన స్థాయికి మించిన మాట్లాడారు. ప్రజలు ఇప్పటికే జగన్‌కు గుణపాఠం చెప్పారు. ఆయన తీరు మారలేదు. ప్రస్తుతం నెల్లూరు ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమాలతో సంతోషంగా ఉన్నారు. అలాంటి ప్రాంతంలో అశాంతి సృష్టించే ప్రయత్నం చేస్తే సహించేది లేదు. జగన్‌కు ప్రజలు త్వరలో సరైన సమాధానమిస్తారు" అని మంత్రి పేర్కొన్నారు.

**మత్స్యకారులకు జగన్ క్షమాపణలు చెప్పాలి**

చేసిన తప్పులకు జువ్వలదిన్నె హార్బర్ వద్ద నిలబడి మత్స్యకారులకు జగన్ క్షమాపణలు చెప్పాలని ఆనం డిమాండ్ చేశారు. "అది చేయకుండా ఆయన ప్రభుత్వాన్ని విమర్శించడం సరైంది కాదు. బెంగళూరులో ప్యాలెస్‌లో నుంచి జగన్ రాజకీయాలు చేస్తున్నారు. ప్రజల మధ్యకు రాకుండా, వారి జీవితాల్ని అర్థం చేసుకోలేని నాయకుడిగా ఆయన మారిపోయారు. రాష్ట్రంలో జ'గన్ కల్చర్'కు చోటు లేదు. కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి, ఉపాధి అవకాశాలపై దృష్టి పెట్టింది. ప్రజల భవిష్యత్తు కోసం పని చేస్తోంది" అని ఆనం తెలిపారు.

# యుద్ధానికి త్వరలో ముగింపు

-మొదటిపేజీ తరువాయి

ఇందులో భాగంగా తమ సైన్యాధిపతి ఫీల్డ్ మార్షల్ అసీం మునీర్ నేతృత్వంలో ఓ బృందాన్ని టెహ్రాన్‌కు పాకిస్థాన్ బుధవారం పంపించింది. మరోవైపు- ఇరాన్ ఓడరేవుల దిగ్బంధనాన్ని అమెరికా కొనసాగిస్తోంది. దీంతో ఆగ్రహించిన టెహ్రాన్.. దిగ్బంధనాన్ని ఉపసంహరించుకోకపోతే ప్రాంతీయంగా వాణిజ్య కార్యకలాపాలను అడ్డుకుంటామని తాజాగా హెచ్చరించింది. పర్షియన్ గల్ఫ్, ఒమన్ సముద్రం, ఎర్రసముద్రం వ్యాప్తంగా ఎగుమతులు, దిగుమతులు సాగనివ్వబోమని పేర్కొంది.

**ఇరాన్ అణ్వస్త్రాలను తయారుచేసుకునేది: ట్రంప్**

ప్రస్తుత పరిస్థితులను పరిశీలిస్తే.. ఇరాన్‌తో యుద్ధం దాదాపు ముగిసినట్లే కనిపిస్తోందని ట్రంప్ బుధవారం ఓ వార్తాసంస్థతో ముఖాముఖిలో వ్యాఖ్యానించారు. అయితే పూర్తిస్థాయి పరిష్కార మార్గం కోసం చర్చలు ఇంకా జరగాలన్నారు. తాము ఇప్పుడు నిలువరించి ఉండకపోతే.. ఇరాన్ అణ్వస్త్రాలను తయారు చేసుకొని ఉండేదని ఆయన పేర్కొన్నారు. ఆ దేశంపై సైనిక చర్యను ఇంకా పూర్తిగా ఆపేయలేదని, పరిస్థితిని బట్టి ఆ విషయంలో ముందడుగు వేస్తామని చెప్పారు. కాల్పుల విరమణ గడువు పొడిగింపునకు కాకుండా, శాశ్వత శాంతి ఒప్పందంవైపే తాము మొగ్గుచూపుతున్నామని అన్నారు. యుద్ధం ముగిశాక చమురు ధరలు భారీగా తగ్గుతాయని పేర్కొన్నారు. ఇరాన్‌కు ఆయుధాలు ఇవ్వకుండా ఉండేందుకు చైనా అంగీకరించిందని ట్రంప్ తెలిపారు.

**మరో రెండు వారాలపాటు కాల్పుల విరమణ?**

అమెరికా-ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం గడువు ఈ నెల 22తో ముగియనుంది. దాన్ని కనీసం మరో రెండు వారాలపాటు పొడిగించాలని, తద్వారా శాశ్వత ఒప్పందం కుదిరే దిశగా దౌత్య ప్రయత్నాలు కొనసాగేలా చూడాలని మధ్యవర్తులు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ప్రధానంగా ఇరాన్ అణు కార్యక్రమం, హార్మూజ్ జలసంధి, యుద్ధం కారణంగా కలిగిన నష్టానికి పరిహారం చెల్లింపు అంశాల్లో ఏకాభిప్రాయం కుదరకపోవడం వల్లే వాషింగ్టన్-టెహ్రాన్ తొలి దఫా చర్చలు విఫలమయ్యాయి. వీటిపై ఇరుపక్షాల మధ్య రాజీ కుదిర్చేందుకు మధ్యవర్తులు కృషిచేస్తున్నట్లు తెలుస్తోంది.

## 29 శాఖలు తన వద్దే..

-మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం నితీశ్ కుమార్‌కు అత్యంత విశ్వాసపాత్రులుగా పేరున్న జేడీ(యూ) నేతలు బిజేంద్ర కుమార్ యాదవ్, విజయ్ కుమార్ చౌధరీలు కేబినెట్ మంత్రులుగా ప్రమాణం చేశారు. ఇద్దరికీ ఉపముఖ్యమంత్రి పదవులు దక్కాయి. హోం, ఆరోగ్యశాఖ సహా కీలక 29 శాఖలను సీఎం చౌధరీ తన వద్దే ఉంచుకున్నారు. డిప్యూటీ సీఎం విజయ్ కుమార్‌కు విద్యా, రవాణాతో పాటు 10 శాఖలను అప్పగించారు. బిజేంద్ర యాదవ్‌కు ఆర్థిక శాఖ సహా 8 శాఖలను కేటాయించినట్లు కేబినెట్ సచివాలయ విభాగం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ప్రమాణం అనంతరం ఉన్నతాధికారులతో తొలిసారిగా సీఎం చౌధరీ సమావేశమయ్యారు. అవినీతికి వ్యతిరేకంగా ఆదేశాలు జారీ చేశారు. బిహార్‌లో మోదీ-నితీశ్ నమూనాలో పరిపాలన కొనసాగుతుందని హామీ ఇస్తున్నానని అనంతరం మీడియా సమావేశంలో చౌధరీ వెల్లడించారు. సమ్రాట్ చౌధరీకి ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుభాకాంక్షలు తెలిపారు. "ప్రజాసేవపై ఆయనకున్న అంకితభావం, అట్టడుగు స్థాయిలో పనిచేసిన అనుభవం రాష్ట్రానికి ఎంతో మేలు చేకూరుస్తాయి. ఆయన సమర్థమైన పాలనలో బిహార్ అభివృద్ధిలో కొత్త శిఖరాలను అందుకుంటుందని పూర్తిగా విశ్వసిస్తున్నాను" అని 'ఎక్స్' వేదికగా ప్రధాని పోస్టు పెట్టారు.

## నా కారునే తనిఖీ చేస్తారా?

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, కేంద్ర బలగాలపై తీవ్ర ఆరోపణలు చేశారు. బుధవారం కోల్‌కతా విమానాశ్రయానికి వెళుతుండగా, తన కారును తనిఖీ చేసేందుకు కేంద్ర బలగాలు ప్రయత్నించాయని ఆమె ఆరోపించారు. ఈ ఘటన రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. ఉత్తర దినాజ్‌పూర్ జిల్లాలోని ఇస్లాంపూర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో మమత ఈ విషయంపై మాట్లాడారు. "ఈరోజు డం డం విమానాశ్రయంలో నా కారును తనిఖీ చేయడానికి కేంద్ర బలగాలు వచ్చాయి. నేను తనిఖీ చేసుకోమని చెప్పాను. కానీ వారు భయంతో పారిపోయారు. నా కారును తనిఖీ చేస్తే నాకు సంతోషమే. నేను దొంగను కాదు, దోపిడీదారును కాదు. ప్రభుత్వం నుంచి ఒక్క పైసా కూడా జీతంగా తీసుకోను" అని ఆమె అన్నారు. అంతేకాకుండా, "టీఎంసీ నేతల కార్లనే ఎందుకు తనిఖీ చేస్తున్నారు? ప్రధాని, హోంమంత్రి, బీజేపీ నేతల వాహనాలను ఎందుకు తనిఖీ చేయరు? ఈ ఎన్నికలు ఎందుకు ఇలా జరుగుతున్నాయి?" అని ఆమె ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు. తృణమూల్ కాంగ్రెస్ నేతలు, వారి కుటుంబ సభ్యుల వాహనాలను తనిఖీ చేయాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసిందని టీఎంసీ ఆరోపిస్తున్న నేపథ్యంలో ఈ ఘటన జరగడం గమనార్హం. పార్టీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ, ఆయన భార్య వాహనాలను కూడా తనిఖీ చేయాలని ఆదేశాల్లో ఉన్నట్లు టీఎంసీ మంగళవారం ఆరోపించింది. ఈ సందర్భంగా మమత మరిన్ని సంచలన ఆరోపణలు చేశారు. "కేంద్ర మంత్రులు డబ్బులు తీసుకొస్తున్నారు. కేంద్ర బలగాల వాహనాల్లో ఏం వస్తుందో నాకు తెలుసు" అని ఆమె వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో కేంద్ర ఆర్థిక మంత్రి కార్డులు పంచుతూ ఆర్థిక హామీలు ఇస్తున్నారని, ఇది ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించడమేనని ఆమె విమర్శించారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని కోరారు.

## 'చెవిలో పువ్వు'ను జగనే నమ్మట్లేదు

- మొదటి పేజి తరువాయి

సత్యప్రసాద్, పార్టీ చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షుడు షణ్ముఖరెడ్డి, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, శాప్ ఛైర్మన్ రవినాయుడు, తుడా ఛైర్మన్ దివాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..

**కార్యకర్తలే పార్టీకి పట్టుగొమ్మలు**

తెదేపాలో కార్యకర్తే అధినేత. ఇటీవల పార్టీ ఆవిర్భావ దినోత్సవాన సీఎం చంద్రబాబు పక్కన సామాన్య కార్యకర్తలే కూర్చున్నారు. కోటిమంది సభ్యులున్న ఇంతపెద్ద కుటుంబంలో చిన్నచిన్న సమస్యలు సహజం. అలిగి ఇంట్లో కూర్చుంటే నష్టపోయేది మనమే. అధునాతన సాంకేతికతతో 'మై తెదేపా యాప్' ద్వారా ప్రతి కార్యకర్త శ్రమను గుర్తిస్తున్నాం. ఒక క్లస్టర్ ఇన్‌ఛార్జికి, మండల అధ్యక్షుడికి పొలిట్‌బ్యూరోలో చోటుకల్పించడమే ఇందుకు నిదర్శనం.

**రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేయం**

ఐదేళ్లలో అభంశుభం తెలియని అమర్‌నాథ్ గౌడ్, అబ్దుల్ సలామ్, తోట చంద్రయ్య వంటివారిని నిర్దాక్షిణ్యంగా పొట్టనబెట్టుకున్నారు. మేము వారిలా రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేయట్లేదు. తప్పుచేసినవారిపై చట్టపరిధిలోనే కఠిన చర్యలు తీసుకుంటున్నాం. మూడురోజుల క్రితం ఆలయం (తిరుచానూరు) వద్ద కారు తీయమన్నందుకు భక్తులపై చెవిరెడ్డి మనుషులు దాడి చేయడం దారుణం. ఇలాంటి దుశ్చర్యలను ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు.

## దేవుడు అన్నీ చూస్తున్నాడు..

మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ ఏపీలోని కూటమి ప్రభుత్వంపై, సీఎం చంద్రబాబుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ప్రస్తుతం పాలన అన్యాయంగా సాగుతోందని, దేవుడు అన్నీ చూస్తున్నాడని వ్యాఖ్యానించారు. కళ్లు మూసుకుని తెరిచేలోపు మళ్లీ మన ప్రభుత్వం వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

నెల్లూరు జిల్లా పర్యటనలో భాగంగా ఆయన జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక మత్స్యకారులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ ప్రభుత్వ హయాంలో మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట వేశామని జగన్ గుర్తుచేశారు. రాష్ట్రంలో రూ.26 వేల కోట్లతో నాలుగు కొత్త పోర్టులు, 10 ఫిషింగ్ హార్బర్లు, ఆరు ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. మచిలీపట్నం, మూలపేట పోర్టుల పనులు 35 శాతం పూర్తి చేశామని, రామాయపట్నం పోర్టు పనులు దాదాపు పూర్తయ్యాయని వివరించారు. 2024 మార్చి 12న తాము జువ్వలదిన్నె హార్బర్‌ను వర్చువల్‌గా ప్రారంభించామని, కానీ నేటికీ దానిని మత్స్యకారులకు ఎందుకు అప్పగించలేదని కూటమి ప్రభుత్వాన్ని జగన్ ప్రశ్నించారు. చంద్రబాబు ప్రభుత్వం మత్స్యకారులకు మేలు చేయకపోగా, వారి పొట్ట కొడుతోందని విమర్శించారు. జువ్వలదిన్నె నుంచి మత్స్యకారులను తరిమివేసేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు.

మార్చి 12న నారా లోకేశ్ జువ్వలదిన్నెను సందర్శించగా, 16న ఇక్కడ సీజ్ చేసిన బోట్లు ఎత్తుకెళ్లిపోయారని జగన్ ఆరోపించారు. అధికారంలో ఉన్న పెద్దలే ఈ దొంగతనం చేశారని, అందుకే ఒక్కరినీ అరెస్టు చేయలేదని అన్నారు. బోట్లు ఎత్తుకెళ్లేవారికి ముఖ్యమంత్రి కొడుకు ఆశీస్సులు ఉన్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. మూడేళ్లు కళ్లు మూసి తెరిచేలోగా గడిచిపోతాయని, ఆ తర్వాత వచ్చేది తమ ప్రభుత్వమేనని జగన్ ధీమా వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి రాగానే ప్రైవేట్ డిఫెన్స్ కంపెనీని ఇక్కడి నుంచి తరలిస్తామని హామీ ఇచ్చారు. ఫిషింగ్ హార్బర్లు మత్స్యకారుల హక్కు అని, వాటిని చంద్రబాబు తాత కూడా వారి నుంచి తీసుకోలేరని జగన్ స్పష్టం చేశారు.


## టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేశ్..

- మొదటి పేజి తరువాయి

సీఎం చంద్రబాబు నాయుడు అన్ని సమీకరణాలను బేరీజు వేసుకుని ఈ కసరత్తు చేశారని పల్లా పేర్కొన్నారు. 29 మందితో పొలిట్‌బ్యూరో, 31 మందితో జాతీయ కమిటీ, 185 మందితో రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేశారు. పార్టీకి విధేయులుగా ఉంటూ, కష్టపడి పనిచేసిన వారికి ఈ నియామకాల్లో పెద్దపీట వేశామని స్పష్టం చేశారు. గతానికి భిన్నంగా, క్షేత్రస్థాయి కార్యకర్తలకు సైతం అత్యున్నత పదవులు కట్టబెడుతూ చంద్రబాబు సంచలన నిర్ణయం తీసుకున్నారని అన్నారు. గజపతినగరం మండల పార్టీ అధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి, మంగళగిరి క్లస్టర్ ఇన్‌చార్జి గుత్తికొండ ధనుంజయ్‌కు నేరుగా పొలిట్‌బ్యూరోలో స్థానం కల్పించడమే ఇందుకు నిదర్శనమని వివరించారు. ఈ కమిటీల కూర్పులో సామాజిక న్యాయానికి అత్యధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు స్పష్టమవుతోంది. 185 మంది సభ్యులున్న రాష్ట్ర కమిటీలో 122 మంది బడుగు, బలహీన వర్గాల వారేనని పల్లా తెలిపారు. ఇందులో బీసీలకు 77 (40%), ఎస్సీలకు 25 (25%), ఎస్టీలకు 7 (3.8%), మైనార్టీలకు 13 (7%) చొప్పున స్థానాలు కల్పించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మహిళలకు పెద్దపీట వేశారు. రాష్ట్ర కమిటీలో 50 మంది మహిళలకు అవకాశం ఇవ్వగా... పొలిట్‌బ్యూరో, జాతీయ కమిటీల్లోనూ వారికి సముచిత స్థానం కల్పించారు. 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, నియోజకవర్గాల పునర్విభజన, 33 శాతం మహిళా రిజర్వేషన్లు వంటి భవిష్యత్ పరిణామాలను అంచనా వేస్తూ ఈ కమిటీలను రూపొందించారని పల్లా శ్రీనివాసరావు వెల్లడించారు. ఈ నియామకాల ద్వారా నామినేటెడ్ పదవులు ఆశించి భంగపడిన వారికి న్యాయం చేశామని, పార్టీ బలోపేతానికి ఈ మార్పులు దోహదపడతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# పాఠశాలల్లో పరిశుభ్రత, భద్రతకు ప్రాధాన్యం కలెక్టర్ విజయ కృష్ణన్.





**విద్యార్థుల భద్రత పై ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలి.**

**అనకాపల్లి, పెన్ సత్తా, ఏప్రిల్ 15 :** విద్యార్థులు సురక్షిత మైన పరిశుభ్ర మైన వాతావరణంలో ఉండేలా అన్ని పాఠశాలల్లో అవసర మైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ సమావేశం మందిరం నుంచి జిల్లా లోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు (కేజీబీవీ) మోడల్ స్కూల్ ప్రిన్సిపల్స్ తో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా పాఠశాలలో చదువుతున్న పిల్లల భద్రత పై కీలక ఆదేశాలు చేశారు. పాఠశాల ప్రాంగణంలో ఉన్న పొదలు, పిచ్చి మొక్కలు పెరిగిన ప్రాంతాలను పూర్తిగా తొలగించాలన్నారు. పాఠశాల పరిసరాల్లో ఎలాంటి చెత్త లేకుండా పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలన్నారు. పాములు, విషపురుగులు వంటి వాటి నివారణ కోసం స్నేక్ క్యాచర్ ద్వారా క్రమం తప్పకుండా పరిశీలనలు చేయించాలన్నారు. పాఠశాల కాంపౌండ్ గోడల చుట్టూ తరచుగా స్ప్రేయింగ్ చేయించి, విద్యార్థుల భద్రత దృష్ట్యా మొదటి అంతస్తులో నిద్రించేలా ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాల ప్రాంగణంలో సీజనల్ పండ్లు, కూరగాయలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల హాజరు, ఆరోగ్యం, ఆహార నాణ్యత పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఉపాధ్యాయులు అజాగ్రత్తగా ఉంటే సహించేది లేదన్నారు. ప్రతి వారం కనీసం ఒకసారి ఎంఈఓ లు పాఠశాలలను తనిఖీ చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో డిఈఓ అప్పారావు నాయుడు, కెజిబివి పాఠశాలల జిసిడిఓ జెమీమా పాల్గొన్నారు.

# ఈ నెల 23 న ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి జిల్లా కలెక్టర్






**రెన్యూ సోలార్ పరిశ్రమకు శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి.**

**అనకాపల్లి, పెన్ సత్తా, ఏప్రిల్ 15:** ఈ నెల 23 న జిల్లాలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రానున్న నేపథ్యంలో రాంబిల్లి సెజ్ లో నిర్వహించనున్న రెన్యూ ఫోటో వోల్టాయిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ భూమి పూజ కార్యక్రమానికి సంబంధించి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అందుకుగాను పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్, జిల్లా ఎస్పి తుహిన్ సిన్హా తో కలిసి అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సుమారు 10 నుంచి 20 వేల మంది ప్రజలు హాజరవుతారని అంచనా వేస్తూ, అందుకు తగిన విధంగా పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సభావేదిక స్టేజీ ఏర్పాట్లు, వి ఐ పి, వి వి ఐ పి గ్యాలరీ, డెకరేషన్ తదితర ఏర్పాట్లు నిర్దేశిత సమయం లోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాంబిల్లి మండలం గజిరెడ్డిపాలెం సమీపంలో 10 ఎకరాల్లో సభా ప్రాంగణ ఏర్పాట్లు జరుగుతున్నాయని చెప్పారు. 15 ఎకరాల విస్తీర్ణంలో పబ్లిక్ పార్కింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పార్కింగ్ ప్రదేశంలో ఎల్.ఈ.డి స్క్రీన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి గ్యాలరీలో 500 మంది కూర్చునే విధంగా సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్యాలరీకి ఒక ఎంఆర్వోను ఇన్‌చార్జ్‌గా నియమించి, కూర్చునే ఏర్పాట్లు, తాగునీరు, ఇతర అవసరాలను సమర్థంగా పర్యవేక్షించాలని తెలిపారు. ప్రజలను తరలించేందుకు సుమారు 200 బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రతి బస్సులో ఉదయం 7 గంటల లోపు తాగునీరు, ఆహారం అందుబాటులో ఉండేలా బస్ ఇన్‌చార్జ్‌లు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని పోలీస్ శాఖకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. సభా ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి, నిరంతర పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ప్రవేశ, నిష్క్రమణ మార్గాల్లో ట్రాఫిక్‌ను సమర్థంగా నియంత్రించాలని సూచించారు. అదే విధంగా, వీఐపీ భద్రతకు ప్రత్యేక బందోబస్తు, క్యూలైన్ నిర్వహణ చర్యలు చేపట్టాలని, అత్యవసర పరిస్థితులలో స్పందించేందుకు క్విక్ రెస్పాన్స్ టీమ్‌లను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.

ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని సభా ప్రాంగణంలో తగినన్ని తాగునీరు, మజ్జిగ పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. తగినన్ని మెడికల్ క్యాంపులు, అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని వైద్యశాఖను ఆదేశించారు. సభ జరుగనున్న ప్రాంగణం, రహదారులు పూర్తిగా శుభ్రపరచి, శానిటేషన్ పనులు సమగ్రంగా నిర్వహించాలని , తగినన్ని టాయిలెట్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ప్రజలకు సులభంగా చేరుకునేందుకు మార్గదర్శక సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు, ఆర్డీవో అయేషా, సంబంధిత శాఖల అధికారులు, రెన్యూ సోలార్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత, శాంతి భద్రతల పై ఎస్పీ తుహిన్ సిన్హా కీలక ఆదేశాలు.





**అనకాపల్లి, పెన్ సత్తా, ఏప్రిల్ 15:** అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ తుహిన్ సిన్హా అధ్యక్షతన నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లాలో పెండింగ్ కేసులు, రోడ్డు ప్రమాదాల నివారణ, శాంతి భద్రతల పరి రక్షణ, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం పై అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణను రూపొందించాలని ఎస్పీ ఆదేశించారు.

హెల్మెట్ లేకపోవడం, సీట్ బెల్ట్ ధరించకపోవడం, రాంగ్ రూట్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్‌ల పై కఠినంగా వ్యవహరించాలన్నారు.

?పెండింగ్ చలానాలు చెల్లించని వాహనాలను సీజ్ చేసి, రవాణా శాఖ ద్వారా లైసెన్సుల రద్దుకు సిఫార్సు చేయాలి. మహిళా సంరక్షణ కార్యదర్శుల ద్వారా ఆన్‌లైన్ చెల్లింపుల పై అవగాహన కల్పించాలి. నేషనల్ హైవే, ఆర్ అండ్ బి, జీవీఎంసీ, రవాణా శాఖల సమన్వయంతో ప్రమాదకర ప్రాంతాల్లో సాండ్ డ్రమ్స్, రంబుల్ స్ట్రిప్స్, స్పీడ్ బ్రేకర్లు, రేడియం స్టిక్కర్లు, లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. సెజ్ ప్రాంతాలు, బ్రాండిక్స్ బస్సు డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి అని, ప్రమాద చిత్రాల ద్వారా ప్రజల్లో మార్పు తీసుకురావాలన్నారు. రౌడీ షీటర్లకు ప్రతివారం కౌన్సిలింగ్ నిర్వహించి, రూ. 1 లక్షకు బైండోవర్ చేయాలి. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే పీడీ యాక్ట్ నమోదు చేయాలి. ఎన్.డి.పి.ఎస్ కేసుల్లో తరచూ నేరాలకు పాల్పడుతున్న వారి పై పిట్ ఎన్.డి.పి.ఎస్ కింద కఠిన చర్యలు తీసుకుని జైలుకు పంపాలి.

?సైబర్ నేరాలు, మహిళల పై జరుగుతున్న నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తూ అవగాహన సదస్సులు నిర్వహించాలి.

దర్యాప్తులో ఫేస్ రికగ్నిషన్ సర్విలియన్స్, సిసిటిఎన్ఎస్, ఈ-సాక్ష్య, యాప్ 360 వంటి అప్లికేషన్లను విరివిగా వాడి కేసుల చేధనలో వేగం పెంచాలి. తప్పిపోయిన బాలబాలికల గుర్తింపు, చోరీకి గురైన వాహనాల ఆచూకీ కోసం సాంకేతికతను జోడించాలి అని తెలిపారు. పారిశ్రామిక ప్రాంతాల పోలీస్ స్టేషన్లలో ఎస్.ఓ.పి పక్కాగా అమలు చేయాలి. ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు తక్షణమే స్పందించేలా సిద్ధంగా ఉండాలి.

స్టేషన్లలో నిల్వ ఉన్న బాణాసంచా, పేలుడు పదార్థాలను కోర్టు అనుమతితో ఫైర్ ఆఫీసర్ సమక్షంలో నాశనం చేయాలి. స్మార్ట్ పోలీసింగ్‌లో భాగంగా సిసిటిఎన్ఎస్ లో డేటా అప్లోడ్ చేయుటలో జిల్లాలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పీసీలు పి.శ్రావణ్ కుమార్, ఎం.వంశీకృష్ణ, వై.వెంకటస్వామి, హెడ్ కానిస్టేబుల్ ఎన్.మహేష్, ఎస్.జయశ్రీ, ఎం.వీరు నాయుడు, ఎల్.జగదాంబ లకు ఎస్పీ ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు, వివిధ విభాగాల డీఎస్పీలు ఎం.శ్రావణి, పి.శ్రీనివాసరావు, బి.మోహనరావు, ఇ.శ్రీనివాసులు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బాల సూర్యారావు, లక్ష్మి, గణేష్, సేనం రమేష్, పిల్లా రమేష్, సీఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# క్రైట్స్ విద్యాసంస్థల విజయకేతనం

- మండలాన్ని కుదిపేసిన ఫలితాలు
- ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ పరీక్షల్లో సత్తా చాటిన క్రైట్స్ విద్యార్థులు
- గురువుల నిబద్ధత, విద్యార్థుల కృషి కలయికే ఈ ఘనవిజయం

**అచ్యుతాపురం, పెన్ సత్తా, ఏప్రిల్ 15 :** మరోసారి క్రైట్స్ విద్యాసంస్థలు విజయపతాకాన్ని ఎగరవేశాయి. ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ పరీక్షల్లో విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ఉన్నత మార్కులు సాధించి మండల స్థాయిలో తమ సత్తా చాటారు. ప్రతి తరగతిలోనూ మెరుగైన ఫలితాలు నమోదు కావడం సంస్థ ప్రతిష్టను మరింత పెంచింది.

ఈ ఫలితాల్లో వై. పూజిత (986), ఎస్. శ్రీలేఖ (986) అత్యుత్తమ మార్కులతో మెరిసి టాప్ స్థానాలను కైవసం చేసుకోగా, పారిపల్లి దేవి (460), కె. హరిత (459) కూడా ప్రతిభ కనబరిచి మండల టాప్ ర్యాంకుల్లో నిలిచారు. ఇతర విద్యార్థులు కూడా మంచి మార్కులు సాధించడం క్రైట్స్ విద్యాసంస్థల విద్యా ప్రమాణాలకు నిదర్శనంగా నిలిచింది.

ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ రెడ్డి చిరంజీవి మాట్లాడుతూ “ఇది సాధారణ విజయం కాదు. గురువుల అంకితభావం, విద్యార్థుల పట్టుదల కలిసొచ్చిన ఫలితం అన్నారు. లక్ష్యంపై దృష్టి పెడితే విద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు అని పేర్కొన్నారు. చదువులతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచిస్తూ, “పట్టుదల ఉంటే అసాధ్యం అనేది లేదు” అని విద్యార్థులను ప్రోత్సహించారు.

విద్యార్థుల విజయం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాలు సాధించి క్రైట్స్ విద్యాసంస్థలను నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. గురువుల మార్గదర్శకతే ఈ విజయానికి మూలమని స్పష్టం చేశారు.

విద్యార్థుల ప్రతిభను వెలికితీసే దిశగా క్రైట్స్ విద్యాసంస్థలు చేస్తున్న కృషి అభినందనీయమని తల్లిదండ్రులు, స్థానికులు ప్రశంసించారు. డైరెక్టర్లు రెడ్డి గణేష్, విల్లూరి ప్రసాద్, అడిగర్ల శంకరరావు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# అక్రమ కేసులతో టీడీపీ నేతలపై టార్గెట్?

- అధికారుల వ్యవహారంపై: ప్రగడ ఆగ్రహం
- కార్యకర్తలకు అండగా ఉంటామని భరోసా



**అచ్యుతాపురం, పెన్ సత్తా, ఏప్రిల్ 15 :**నియోజకవర్గంలో టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలపై కొందరు అధికారులు కావాలని అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మండిపడ్డారు. అచ్యుతాపురం టీడీపీ పార్టీ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశంలో ఈ అంశం పై ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా ప్రగడ మాట్లాడారు. నియోజకవర్గంలో కొందరు అధికారులు పక్షపాత ధోరణితో వ్యవహరిస్తూ, టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలను టార్గెట్ చేస్తున్నారని విమర్శించారు. కావాలనే అక్రమ కేసులు బనాయించడం ద్వారా ఒత్తిడి తీసుకురావాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ఈవిషయాన్ని త్వరలోనే పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు.

నియోజకవర్గంలోని టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. పార్టీని మరింత బలంగా, తిరుగులేని శక్తిగా ముందుకు నడిపిస్తామని తెలిపారు. కొందరు అధికారులకు పాత ధోరణి ఇంకా కొనసాగుతోందని, ఇకనైనా తమ వైఖరిని మార్చుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శులు రాజాన రమేష్ కుమార్, ధూళి రంగనాయకులు మండల అధ్యక్షులు పీలా తులసిరామ్, ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, శివన్నారాయణమూర్తి, గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు. అక్రమ కేసులపై తీవ్ర చర్చ సమావేశంలో అక్రమ కేసుల అంశం ప్రధానంగా ప్రస్తావనకు వచ్చి, నాయకులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న చర్యలను ఖండించారు. అవసరమైతే రాష్ట్ర స్థాయిలో పోరాటానికి సిద్ధమని తెలుగుదేశం పార్టీ నాయకులు స్పష్టం చేశారు.

# బ్రాండిక్స్ సేవతో 50 మందికి కంటి వెలుగులు

- 149వ ఉచిత కంటి శిబిరం విజయవంతం
- దొరస్వామికి రోగుల చిరునవ్వులతో కృతజ్ఞతలు





**అచ్యుతాపురం, పెన్ సత్తా, ఏప్రిల్ 15 ::** సామాజిక సేవలో ముందంజలో నిలుస్తున్న బ్రాండిక్స్ ఇండియా మరోసారి తన మానవతా దృక్పథాన్ని చాటుకుంది. సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 149వ ఉచిత కంటి వైద్య శిబిరం ద్వారా 50 మంది రోగులకు విజయవంతంగా కంటి శస్త్రచికిత్సలు నిర్వహించి, వారికి మళ్లీ కంటి వెలుగులు ప్రసాదించింది. బ్రాండిక్స్ ప్రాంగణంలో నిర్వహించిన ప్రాథమిక వైద్య పరీక్షల్లో కంటి సమస్యలతో బాధపడుతున్న పలువురిని గుర్తించారు. వీరిలో అత్యవసర శస్త్రచికిత్స అవసరమైన 50 మందిని విశాఖపట్నంలోని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించారు. అక్కడ నిపుణులైన వైద్యులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శస్త్రచికిత్సలు నిర్వహించారు. శస్త్రచికిత్సల అనంతరం రోగులకు రెండు రోజులపాటు పూర్తిస్థాయి వైద్య పర్యవేక్షణతో పాటు అవసరమైన మందులను ఉచితంగా అందించారు. కోలుకున్న రోగులను ప్రత్యేక వాహనాల్లో సురక్షితంగా తిరిగి బ్రాండిక్స్ ప్రాంగణానికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా రోగులకు పులిహోర, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వారిని వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. కంటి వెలుగులు తిరిగి పొందిన రోగులు ఆనందంతో బ్రాండిక్స్ ఇండియా భారతీయ భాగస్వామి దొరస్వామికి కృతజ్ఞతలు తెలిపారు.

# కవిటి లోసోషల్ ఆడిట్





**కవిటి పెన్ సత్తా, ఏప్రిల్ 15:** మండలంలో2024-2025 ఆర్థిక సంవత్సరం 18 వ రౌండ్ సోషల్ ఆడిట్ పబ్లిక్ హియరింగ్ బుధవారం నిర్వహించడం జరిగింది.వేజ్ ఖర్చులు- 10 కోట్ల 36లక్షలు ఖర్చు చేయడం జరిగింది.
మెటీరియల్- ఐదు కోట్ల 26 లక్షలు.
కరపాడు, కొజ్జిరియా, సహలాల పుట్టుగ గ్రామపంచాయతీ వర్క్ సైడ్ బోర్డు నిర్వచించవలెనని పిడి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. మరియు బెజ్జిపుట్టుగ హార్టికల్చర్ రీ ఫీలింగ్ చేయమని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడి లవరాజు, ఎ పీడీ రాధా, శ్రీనివాస్ రెడ్డి,
ఫైనాన్స్ మేనేజర్ శ్రావణి, మాజీ జడ్పిటిసిలు బెందాళం రమేష్, పొందల కృష్ణారావు ,రాష్ట్ర కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బార్ల చిన్నబాబు, పిఎసిఎస్ అధ్యక్షులు బాస్ దేవ్ ప్రధాన్, భీమా రౌలో, ఎ పి ఒ మోహన్ రావు, మండల సిబ్బంది పాల్గొన్నారు.ద

## 17 వ తేదీన శ్రీ శ్రీ నూకాంబిక అమ్మవారి నెల పండుగకు ఏర్పాట్లు పూర్తి.






**పరవాడ పెన్ సత్తా, ఏప్రిల్ 15::**మండల కేంద్రం పరవాడలో కొలువుతీరిన శ్రీ శ్రీ నూకాంబిక అమ్మవారి నెల పండుగ వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.ఆలయ కమిటీ ప్రెసిడెంట్ గొరుపూటి వెంకటరమణ,కోశాధికారి గొరుపూటి వెంకటరావు ప్రత్యేక చొరవతో ఆలయానికి పెయింటింగ్ పనులు పూర్తి చేసి,సరికొత్త శోభను చేకూర్చారు.ఈ పెయింటింగ్ పనుల కోసం ఆలయ నిధులతో పాటు స్వర్గీయ ప్రసాదరాజు (వసుధ ఫార్మా) మరియు కేసారపు శ్రీను రమేష్ లక్ష్మి దంపతుల కుమారుడు కిరణ్ మరియు ఉదారంగా విరాళం అందజేశారు.దాతల సహకారంతో పాటు ఆలయ కమిటీ సభ్యుల నిరంతర పర్యవేక్షణలో ఆలయ ప్రాంగణం ఇప్పుడు ఆధ్యాత్మిక కాంతులతో విరాజిల్లుతోంది.ఆలయ అభివృద్ధి పనుల కోసం భక్తులు అందించే విరాళాల సేకరణలో పారదర్శకతను పెంచేందుకు "పరవాడ శ్రీ నూకాంబిక ఆలయ వెల్ఫేర్ అసోసియేషన్ " పేరిట ప్రత్యేక బ్యాంక్ ఖాతా ప్రారంభించడమైనది. బ్యాంక్ ఖాతా సంఖ్య 60575048123.
అలాగే,ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూఆర్ కోడ్ బోర్డులను కూడా ఏర్పాటు చేయడం జరిగింది.శుక్రవారం జరగనున్న నెల పండుగ సందర్భముగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి, అమ్మవారికి పసుపు, కుంకుమలు సమర్పించి,ఆ తల్లి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ ప్రతినిధులు కోరారు.

# వెంకటాపురంలో ఎల్ఎల్పి ప్రాసెసింగ్ యూనిట్ పరిశ్రమకు బ్రేక్!





4/15/26, 12:47 PM NOC CANCELLATION - Google Docs

**NOC CANCELLATION**

Date: 15/04/2026,
Venkatapuram.

**Sub**: Cancellation of NOC for establishment of TSAA Metals and Alloys LLP Processing Unit at Sy. No. 332/2 - Regarding.

With reference to the subject cited above, it is hereby informed that Amit Goyal S/o Jagadish Goyal had previously applied for the establishment of a Muck and Debris processing unit under the name TSAA Metals and Alloys LLP at Sy. No: 332/2 of Venkatapuram revenue village.

However, following a formal application received from the local residents on 01/03/2026, expressing grave concerns regarding potential environmental pollution and associated health hazards, the matter was placed before the Grama Sabha.

In the Grama Sabha meeting held on 14/04/2026, a unanimous resolution was passed to stop the establishment of the said unit to protect the public interest and health of the villagers. Consequently, the Gram Panchayat hereby cancels the NOC previously considered/issued for this unit with immediate effect. No further activity regarding the setup of this processing unit shall be permitted at this site.

15/4/2026
Panchayat Secretary
పంచాయితీ కార్యదర్శి
Venkatapuram Gram Panchayat

1/1

✸ గ్రామసభలో కాలుష్య పరిశ్రమ పై కన్నెర్ర,
✸ ఎన్వోసి రద్దు

**మునగపాక, పెన్ సత్తా, ఏప్రిల్ 15:**మండలం లోని వెంకటాపురం పంచాయతీ పరిధిలో పర్యావరణ హానికారక పరిశ్రమ ఏర్పాటుకు బ్రేక్ పడింది. గతంలో గ్రామ పంచాయతీ జారీ చేసిన నిరభ్యంతర పత్రం(ఎన్వోసి) రద్ద చేశారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని గ్రామంలో మంగళవారం నిర్వహించిన సర్వజన సభలో కాలుష్య పరిశ్రమ ఏర్పాటు పై గ్రామస్తులు తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేశారు. పరిశ్రమ ఏర్పాటుతో ప్రజారోగ్యం దెబ్బతింటుందని ప్రజలు ధ్వజమెత్తారు. భారత రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కును గ్రామస్తులు కోల్పోతారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు లిఖత పూర్వక అభ్యంతరాలు వ్యక్తం కావడంతో గతంలో ఇచ్చిన ఎన్వోసి ని రద్దు చేస్తూ అధికారులు చర్యలు తీసుకున్నారు. ప్రజా వ్యతిరేకత కారణంగా గతంలో మంజూరు చేసిన నిరభ్యంతర పత్రాన్ని రద్దు చేస్తున్నట్టు పరిశ్రమ నిర్వాహకులకు గ్రామ కార్యదర్శి లేఖ రాసారు. ఈ లేఖ ప్రతిని కాలుష్య నియంత్రణ మండలికి పంపుతున్నట్టు తెలిపారు. గతంలో గ్రామ పంచాయతీ జారీ చేసిన నిరభ్యంతర పత్రం అధారంగా ఎటువంటి చర్యలు చేపట్టవద్దని పిసిబిని కోరారు.
వెంకటాపురం గ్రామ పంచాయతీ పరిధి లోని సర్వే నెంబర్ 332/2 లో టిఎస్ఎఎ మెటల్స్ అండ్ ఎల్లాయ్స్ ఎల్ఎల్పి ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు కు ఎన్వోసి జారీ చేయాల్సిందిగా గతంలో అమిత్ గోయల్ పంచాయతీకి దరఖాస్తు చేశారు. ఈ దరఖాస్తు ఆధారంగా ఎటువంటి గ్రామసభ నిర్వహించకుండానే పంచాయతీ పాలకవర్గం ఎన్వోసి గతంలో జారీ చేసింది. కాలుష్య పరిశ్రమలు జనవాసాలకు కనీసం అర కిలో మీటరు దూరంలో ఉండాలన్న కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నిబంధనకు వ్యతిరేఖంగా జారీ అయిన ఎన్వోసిని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. కాలుష్య కాటుకు ప్రజల ప్రాణాలు బలిపెట్ట వద్దని అంబేద్కర్ జయంతి సందర్భంగా



నిర్వహించిన గ్రామ సభలో ప్రజలు నిరసన తెలిపారు. దీంతో ఎన్వోసి రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో పరిశ్రమ నిర్వాహకులు పాత ఎన్వోసి ఆధారంగా ప్రతిపాదిత స్థలంలో భూమి పూజను నిర్వహించడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. కాలుష్య పరిశ్రమ ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలతో చలగాటమాడితే సహించబోమని హెచ్చరించారు. ఈ పరిశ్రమ ఇక్కడ ఏర్పాటు అయితే వాయు కాలుష్యం కాటుకు బలికాక తప్పదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భూమి పూజ కార్యక్రమం వద్ద అనుమతులు లేకుండా ఏలా చేస్తున్నారు అని వ్యతిరేకంచిన స్థానికుల పై సంస్థ ప్రతినిధులు దీని ఆపేది లేదు మీకు నచ్చినచోట చెప్పుకొండి అని దురుసుగా వ్యవహారించారు. దీని పై ముడి పదార్థాపు రాళ్లను, శిధిలాలు, డెబ్రీస్ ను తదితర కాలుష్యకారక మైనటువంటి క్రషింగ్ చేసి సిమ్మెంట్ పరిశ్రమలకు రవాణా చేసే పరిశ్రమను ఇక్కడ ఏర్పాటు చేసి స్థానికుల ఆరోగ్యం, ప్రాణాలతో చెలగాటమాడితే సహించబోమని స్థానికులు హెచ్చరించారు.

# రహదారుల భద్రత మన అందరి బాధ్యత.

కొత్తగూడెం టూ టౌన్ సిఐ ప్రతాప్.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా, ఏప్రిల్ 15:**,ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న అరైవ్ -- అలైవ్ కార్యక్రమం కింద బుధవారం టూ టౌన్ పరిధిలోని పలు పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. రహదారుల భద్రత మన అందరి బాధ్యత అనే నినాదంతో జరిగిన ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని నినాదాల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించారు.ఈ సందర్భంగా టూ టౌన్ సీఐ డి ప్రతాప్ మాట్లాడుతూ, చిన్న వయస్సులోనే ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందితే భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారని తెలిపారు.
ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ వినియోగించాలనే విషయాన్ని విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు గుర్తుచేయాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, జీబ్రా క్రాసింగ్ వినియోగం, రహదారి నియమాలను



గౌరవించడం వంటి అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు నష్టపోతున్నాయని, వాటిని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

# తల్లితండ్రుల జ్ఞాపకార్థంగా గ్రామానికి మొబైల్ ఫ్రీజర్ ఏర్పాటు



**చింతకాని పెన్ సత్తా, ఏప్రిల్ 15:**ప్రతినిధి :చిన్నమండవ గ్రామంలో గౌడ కుటుంబానికి చెందిన కీ.శే. పర్చాగాని వెంకటనారాయణ సత్యవతి జ్ఞాపకార్థం సేవా స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనం గ్రామ ప్రజల సహకారంతో, పెద్దల ఆధ్వర్యంలో మొబైల్ ఫ్రీజర్ బాక్స్ ఏర్పాటు చేయడం ఎంతో ప్రశంసనీయమైన విషయం.
ఈ సేవా కార్యక్రమం ద్వారా గ్రామంలో అత్యవసర సమయాల్లో కుటుంబాలకు ఎంతో ఉపశమనం కలిగే ఒక శాశ్వత సదుపాయం అందుబాటులోకి వచ్చింది.
ఇది కేవలం ఒక సౌకర్యం మాత్రమే కాదు...మనుషుల పట్ల ఉన్న మనసు, సేవా భావం, సమాజంపై బాధ్యతకు ప్రతీక. ఇలాంటి మంచి కార్యక్రమాలకు ముందుకు వస్తున్న గౌడ కుటుంబ సభ్యులకు, సహకరించిన గ్రామ ప్రజలకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు గ్రామ సర్పంచ్ సీతారామచంద్రరావు, ఉప సర్పంచ్ తంగిరాల మాధవి, గ్రామ పెద్దలు పర్చగాని వెంకటరాములు, పర్చగాని, లక్ష్మణరావు, వడ్డబోయిన రామారావు ( ా×) మోర్ల కృష్ణ,పర్చగాని, వెంకటేశ్వర్లు, పర్చగాని ఎల్లయ్య,పర్చగాని వెంకటేశ్వర్లు, ఆత్మకూరి రవికుమార్,పర్చగాని, వేణు తంగిరాల మార్క్, తుపాకుల సోములు మరియు వార్డు నెంబర్, కిరణ్ బేబీ రాణి అనిల్ కుమార్, మరియు గ్రామస్తులు రమేష్, నాగరాజు, రాందాస్ జయరాజ్ తదితరుల పాల్గొన్నారు..

# వడియారం ప్రాథమిక పాఠశాలలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం.

**హెల్మెట్ తో ప్రయాణం మీ కుటుంబానికి క్షేమం**






**చేగుంట:పెన్ సత్తా, ఏప్రిల్ 15:** చేగుంట మండలంలోని ప్రాథమిక పాఠశాల వడియారంలో "రోడ్డు భద్రత" నియమాల గురించి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు సిద్ధిరాములు మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపకూడదని, హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపంచకూడదని మరియు ఒకరు ఇద్దరి కంటే ఎక్కువ మంది వాహనాలపై ప్రయాణించ రాదని పేర్కొనడం జరిగింది. విద్యార్థులు రోడ్డుకు ఎడమ వైపున నడవాలని, జీబ్రా క్రాసింగ్ ఉన్నచోటనే రోడ్డు దాటాలని సూచించారు. "గమ్యం కన్నా ప్రాణం మిన్న" కాబట్టి ఆటోలో గాని ఇతర వాహనాలలో గాని పరిమితికి మించి ప్రయాణించకూడదని, మద్యం సేవించి వాహనాలను నడప రాదని తెలియజేయడం జరిగింది.ఈ అవగాహన కార్యక్రమంలో ఉపాధ్యాయులు వసంత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యత, వేగం పై జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రత్యేక దృష్టి.

**ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మాణాలు -- గడువులోపు పూర్తి చేయాలని ఆదేశాలు.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా, ఏప్రిల్ 15:**
సుజాతానగర్ మండలం మర్రి తండ గ్రామంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం సమగ్రంగా పరిశీలించారు. గ్రామంలో మొత్తం 99 ఇళ్లకు అనుమతులు మంజూరు కాగా, అందులో 65 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, మిగిలిన ఇళ్ల పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని సంబంధిత అధికారులు కలెక్టర్‌కు వివరించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామంలో పలువురు లబ్ధిదారుల ఇళ్లను ప్రత్యక్షంగా సందర్శించి నిర్మాణ నాణ్యత, పనుల పురోగతిని సవివరంగా పరిశీలించారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి ఇప్పటివరకు జరిగిన వ్యయం, ప్రభుత్వం నుండి విడుదలైన నిధులు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.
లేబర్ చార్జీలు ఎంత అవుతున్నాయి, అదనంగా లబ్ధిదారులు ఎంత మొత్తం వెచ్చిస్తున్నారు వంటి అంశాలపై ప్రశ్నించి సమగ్ర సమాచారం సేకరించారు. ఈ క్రమంలో మూడ్ మౌనిక, హాథిరాం, భూక్య అమల, భూక్య సునీత, భూక్య పంతులీ తదితర లబ్ధిదారుల ఇళ్లను పరిశీలించారు.
గ్రామంలో సుమారు 650 మంది జనాభా ఉండగా, వారిలో అధిక సంఖ్యలో తాపీ మేస్త్రీలు ఉన్నారని కలెక్టర్ గమనించారు. ప్రభుత్వం అందిస్తున్న రూ.5 లక్షల ఆర్థిక సహాయానికి అదనంగా లబ్ధిదారులు స్వంతంగా పెట్టుబడి పెట్టి, తామే స్వయంగా ఇళ్ల నిర్మాణంలో పాల్గొనడం ద్వారా లేబర్ ఖర్చులను తగ్గించుకుంటూ ఇళ్లను నిర్మించుకుంటున్న విషయాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.
ఇళ్ల నిర్మాణం ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలు, నిబంధనల ప్రకారం జరుగుతోందో లేదో అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. ఇళ్ల విస్తీర్ణం, నిర్మాణ పరిమాణాన్ని అధికారులతో టేప్‌తో కొలిపించి నిర్ధారించారు. ఎలాంటి నాణ్యత లోపాలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు సూచించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, అన్ని నిర్ణయాలను సమర్థవంతంగా అమలు చేయాలని, పనుల పురోగతిపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు అనుగుణంగా, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మిగిలిన ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.
ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపీడీవో భారతి, గృహ నిర్మాణ శాఖ ఏఈ లాల్ సాబ్, పంచాయతీ సెక్రటరీ విజయలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సెవెన్ టూంబ్స్ కటోరా హౌస్, కేబీ మ్యూజియం ను ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించిన పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.



**వనపర్తి జిల్లా పెన్ సత్తా, ఏప్రిల్ 15:**కుతుబ్ షాహి టూంబ్స్ నుంచి గోల్కొండ కోట వరకు 1.3 కిలోమీటర్ల రోప్ వే నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు ఏ స్థాయిలో ఉన్నాయని ఆరా తీశారు. క్లియరెన్స్ స్టేజిలో ఉన్నాయని, ఆయా శాఖల నుంచి అనుమతులు వచ్చిన వెంటనే డీపీఆర్ సిద్ధం చేస్తామని అధికారులు చెప్పారు
అనంతరం కటోరా హౌస్ ను సందర్శించారు.బి
పురావస్తు శాఖ, జిహెచ్ఎంసి హెచ్ఎండిఏ కులీకుతుబ్ షా అర్బన్ డెవలప్మెంట్ ఆటోఆరిటీని సమన్వయం చేసుకుని , డీపీఆర్ ను సిద్ధం చేయాలని పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారుబికటోరా హౌస్ ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. కటోరా హోసే పరిసర ప్రాంతాల్లో ఉన్న వ్యర్థాలను వెనువెంటనే తొలగించాలని జిహెచ్ఎంసి ఆదేశించారు.
తర్వాత గోల్కొండ కోట సమీపంలోని బస్ స్టాప్ వద్ద ఉన్న ఖాళీ ప్రదేశంలో లాడ్ బజార్ తరహాలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాన్నారు. ఈ ప్రతిపాదనలను నేషనల్ మోనుమెంట్ మిషన్ అథారిటీకి పంపి అనుమతులు పొందాలని సూచించారు
అక్కడి నుంచి ఖజానా బిల్డింగ్ మ్యూజియంకు చేరుకున్నారు. ఎంతో చారిత్రాత్మక విలువైన కళాఖండాలు ఉన్న ఈ మ్యూజియంను పర్యాటకంగా అభివృద్ధి చేసి, ప్రజలకు అందుబాటులోకిబి తీసుకురావాల్సినబి
అవసరం ఉందని అన్నారు
ఈ ప్రదేశంలో చేనేత వస్త్రాల ( ఖాదీ) ప్రదర్శన ను ఏర్పాటు చేయాలని పురావస్తు , టీజీటీడీసీ క్యూ క్యూ ఎస్ డి ఏ అధికారులను ఆదేశించారు.కేబీ మ్యూజియం వెనక భాగంలో ఉన్న ఆక్రమణలను పోలీస్ శాఖ సహకారంతో వారం రోజుల్లో తొలగించాలని అన్నారు
ఈ సందర్భంగా మంత్రి జూపల్లి గారు మాట్లాడుతూ.
తెలంగాణలో అద్భుతమైన చారిత్రక కట్టడాలు, వారసత్వ సంపద, ప్రకృతి రమణీయ ప్రదేశాలు ఉన్నాయని, వాటిని ప్రపంచ పర్యాటకులకు పరిచయం చేసేలా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేలా వాటిని అభివృద్ధి చేయడంతో పాటు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని పేర్కొన్నారు
ఈ కార్యక్రమంలో టీజీటీడీసీ ఎండీ గౌతమి, పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున రావు, ఇతర శాలల అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు కావాలి... కానీ ఇళ్లు కూల్చొద్దు





**ఇళ్లను కూల్చే మార్గమే ఎందుకు? ప్రత్యామ్నాయాలు కనిపించవా?**
**రోడ్డు కోసం ఇళ్ల బలి? రేపల్లెవాడలో పెరుగుతున్న వ్యతిరేకత**

**పెన్ సత్తా, ఏప్రిల్ 15:** మండల పరిధిలోని రేపల్లెవాడ గ్రామంలో ప్రతిపాదిత రోడ్డు నిర్మాణం గ్రామ ప్రజల్లో తీవ్ర ఆందోళనకు దారి తీసింది. ఏన్కూరు నుండి నాచారం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వరకు మంజూరైన ఈ రోడ్డు అభివృద్ధికి ప్రతీకగా భావించిన ప్రజలు, ప్రస్తుతం అదే ప్రాజెక్టు తమ ఇళ్లకు ముప్పుగా మారుతుందనే భయంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
ప్రస్తుత ప్రణాళిక ప్రకారం రోడ్డు గ్రామం మధ్యగానే వెళ్లేలా రూపకల్పన చేయడంతో, అనేక ఇళ్లపై ప్రభావం పడే పరిస్థితి నెలకొంది. దశాబ్దాలుగా అక్కడే నివసిస్తూ జీవనాధారాలు ఏర్పరచుకున్న కుటుంబాలు తమ నివాసాలను కోల్పోయే ప్రమాదంలో ఉండటం గ్రామస్థుల్లో అసంతృప్తిని పెంచుతోంది. చిన్న చిన్న పిల్లలతో ఉన్న కుటుంబాలు, వృద్ధులు, కూలీ కార్మికులు తమ భవిష్యత్తు ఏమవుతుందోనన్న ఆందోళనలో ఉన్నారు.
ఇక మరింత కారణమైన అంశం ఏమిటంటే, ఈ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన విషయంపై ఇప్పటివరకు గ్రామ ప్రజలకు ఎలాంటి అధికారిక నోటీసులు గానీ, నోటిమాట గానీ తెలియజేయలేదని వారు ఆరోపిస్తున్నారు. "మా ఇళ్ల మీదుగా రోడ్డు వేయాలనుకుంటే కనీసం ముందుగా సమాచారం ఇవ్వాలి కదా... ఒక్కసారిగా ఇలా ప్రణాళిక తీసుకురావడం అన్యాయం" అంటూ గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
"రోడ్డు నిర్మాణానికి మేము వ్యతిరేకం కాదు. కానీ మా ఇళ్లను కూల్చి అభివృద్ధి చేయడం అన్యాయం. ప్రభుత్వం మా పరిస్థితిని కూడా అర్థం చేసుకోవాలి" అని గ్రామస్థులు స్పష్టంగా చెబుతున్నారు. కొందరు ప్రజలు ప్రత్యామ్నాయంగా గ్రామం పక్కగా రోడ్డు మళ్లించే అవకాశాలు ఉన్నాయని సూచిస్తూ, అధికారుల నిర్లక్ష్యంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.
ఈ సమస్యపై గ్రామంలో పలుమార్లు సమావేశాలు నిర్వహించిన ప్రజలు, ఏకగ్రీవంగా రోడ్డు మార్గాన్ని మార్చాలని నిర్ణయించారు. అనంతరం మండల తహసీల్దార్, మండల అభివృద్ధి అధికారికి వినతి పత్రాలు సమర్పించి, ప్రస్తుత మార్గాన్ని వెంటనే పునఃపరిశీలించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఎటువంటి నష్టం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాన్ని గుర్తించి అమలు చేయాలని, బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు.ఇదిలా ఉండగా, అధికారుల నుంచి ఇంకా స్పష్టమైన హామీ రాకపోవడం ప్రజల్లో అనిశ్చితిని పెంచుతోంది. సమస్య పరిష్కారం కాకపోతే పెద్దఎత్తున ఆందోళనలకు దిగే అవకాశముందని గ్రామ పెద్దలు హెచ్చరిస్తున్నారు. అవసరమైతే రోడ్డు పనులను అడ్డుకునే దిశగా కూడా ముందుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని వారు స్పష్టం చేస్తున్నారు.
అభివృద్ధి పనులు ప్రజల సంక్షేమానికి దోహదపడాలి గానీ, వారి జీవనాధారాలను ప్రమాదంలోకి నెట్టే విధంగా ఉండకూడదని స్థానికులు స్పష్టంగా చెబుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ సముచిత నిర్ణయం తీసుకుంటారా లేదా అనేది ఇప్పుడు కీలకంగా మారింది.

# రోడ్డు భద్రతపై అవగాహనతోనే ప్రమాదాల నివారణ.




**విద్యార్థులు మార్గదర్శకులుగా నిలవాలి" : జిల్లా కలెక్టర్ అంకిత్.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా, ఏప్రిల్ 15:**పజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా నిర్వహిస్తున్న "అరైవ్ -- అ లైవ్" కార్యక్రమంలో భాగంగా బుధవారం పాత కొత్తగూడెం హనుమాన్ బస్తీ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ అంకిత్ ఘనంగా ప్రారంభించారు. "రహదారుల భద్రత మన అందరి బాధ్యత" అనే నినాదంతో ప్రారంభమైన ఈ ర్యాలీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రోడ్డు భద్రతపై నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ రహదారుల భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ప్రజల్లో, ముఖ్యంగా విద్యార్థుల్లో అవగాహన కల్పించడం అత్యంత కీలకమని అన్నారు .చిన్న వయస్సులోనే ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రతపై అవగాహన పెంపొందితే భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారని అన్నారు.
విద్యార్థులు తమ తల్లిదండ్రులు, బంధువులు, ఉపాధ్యాయులు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కార్లలో ప్రయాణించే సమయంలో సీట్ బెల్ట్ ధరించాలనే విషయాన్ని గుర్తుచేయాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్, జీబ్రా క్రాసింగ్ వినియోగం, రోడ్డు నియమాల పాటింపు వంటి అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.
పాఠశాలల్లో రోడ్డు భద్రతపై పోస్టర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు విద్యార్థులకు ప్రత్యేక అవగాహనా తరగతులు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో ర్యాలీలు, అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో భద్రతపై చైతన్యం పెంపొందించాలన్నారు.
రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని, ఈ ప్రమాదాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. "అరైవ్ -- అ లైవ్" కార్యక్రమం ద్వారా ప్రజల్లో రహదారి భద్రతపై విస్తృత అవగాహన కల్పించడం లక్ష్యమని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఏం ఈ ఓ మధురవాణి, ప్రధానోపాధ్యాయులు లక్ష్మి, కోఆర్డినేటర్ నాగశేఖరా శర్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు సంబంధిత శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# కనపర్తి గ్రామంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి



**అనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం పెన్ సత్తా, ఏప్రిల్ 15:**హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం కనపర్తి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు ఈసంపల్లి రమేష్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అధ్యక్షులు రాజమౌళి వార్డ్ మెంబర్ చంద్రమౌళి వార్డు మెంబర్ రాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించండి,

**చేగుంట ఎస్సై చైతన్య రెడ్డి**




**చేగుంట: పెన్ సత్తా, ఏప్రిల్ 15:**చేగుంట మండల కేంద్రంలో బుధవారం నాడు, ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో, రోడ్డు వారోత్సవాల్లో భాగంగా పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంట విద్యార్థులు చేగుంట పాఠశాల నుండి గాంధీ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి, మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చేగుంట ఎస్సై చైతన్య రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలు పాటించినప్పుడే, రోడ్డు ప్రమాదాలను నివారించగలుగుతామని, మద్యం తాగి వాహనాలు నడప రాదని, అతివేగం కూడా ప్రమాదాల కారణమవుతాయని, ద్విచక్ర వాహనాలు నడిపేవారు హెల్మెట్ ధరించాలి వారన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట ఎంఈఓ నీరజ, ఎస్సై 2 బిక్య నాయక్, పోలీస్ సిబ్బంది వెంకటేష్,మహేష్,సిద్దు,రవి, ఉపాధ్యాయులు చల్లా లక్ష్మణ్, గర్దాస్ మనోహర్ రావు, రావుల వెంకటేష్, ఉమామహేశ్వరి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక వ్యవస్థకు చమురు సెగ

పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ ఉద్రిక్తతలు భారత ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీ ఎస్అండ్‌పి గ్లోబల్ రేటింగ్స్ హెచ్చరించింది. ముఖ్యంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు పెరగడం భారత్‌కు పెను సవాలుగా మారనుందని ఈ నివేదికలో విశ్లేషించింది. ఒకవేళ 2026లో ముడిచమురు సగటు ధర బ్యారెల్‌కు 130 డాలర్ల మార్కును తాకితే.. భారత ఆర్థిక వృద్ధి రేటు ఏకంగా 80 బేసిస్ పాయింట్లు లేదా 0.80 శాతం మేర పడిపోయే ప్రమాదం ఉందని సంస్థ అంచనా వేసింది. పశ్చిమాసియా సెగ కేవలం ఇంధన ధరలకే పరిమితం కాకుండా సరఫరా గొలుసులో అంతరాయాల ద్వారా

గృహాలు, కార్పొరేట్ సంస్థలు, బ్యాంకింగ్ రంగంపై కూడా ఒత్తిడి పెంచుతుందని ఎస్అండ్‌పి హెచ్చరించింది. ఈ చమురు షాక్ ప్రభావంతో 2026-27 ఆర్థిక సంవత్సరంలో భారత కార్పొరేట్ రంగం భారీ నష్టాలను చవిచూడాల్సి రావచ్చు. ప్రధానంగా కంపెనీల నిర్వహణ లాభాలు 15 నుంచి 25 శాతం వరకు క్షీణించే అవకాశం ఉందని.. దీంతో సంస్థల రుణ భారం పెరిగి ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతాయని ఎస్అండ్‌పి విశ్లేషించింది. బ్యాంకింగ్ రంగం విషయానికి వస్తే ఆస్తుల నాణ్యత తగ్గి మొండి బకాయిలు 3.5 శాతానికి చేరవచ్చని అంచనా వేసింది. ముఖ్యంగా రసాయన, రిఫైనింగ్, ఏవియేషన్ రంగాలు ఈ ధరల పెరుగుదల వల్ల నేరుగా దెబ్బతినే అవకాశం ఉంది. పెరిగిన దిగుమతి ఖర్చుల వల్ల కరెంట్



అకౌంట్ లోటు పెరగడమే కాకుండా రూపాయి విలువపై కూడా క్షీణత ఒత్తిడి పెరుగుతుందని నివేదిక పేర్కొంది. యుద్ధ తీవ్రత తగ్గి హార్ముజ్ జలసంధి వంటి కీలక మార్గాల్లో రవాణా సాధారణ స్థితికి చేరుకుంటే 2027 నాటికి ఆర్థిక వ్యవస్థ మళ్లీ పుంజుకునే అవకాశం ఉందని పేర్కొంది.

# భారత వృద్ధి 0.8% తగ్గొచ్చు!




భారతదేశ పటిష్టమైన స్థూల ఆర్థిక పునాదులు.. దీర్ఘకాలం పాటు కొనసాగే చమురు ధరల షాక్ ప్రభావాన్ని తగ్గించే అవకాశం ఉన్నప్పటికీ, 2026లో బ్యారెల్ ముడి చమురు సగటు ధర 130 డాలర్లుగా ఉంటే ఆర్థిక వృద్ధి 80 బేసిస్ పాయింట్లు (0.8 శాతం) తగ్గే అవకాశం ఉందని ఎస్ అండ్ పీ గ్లోబల్ రేటింగ్స్ నివేదిక అంచనా వేసింది. ఇదే జరిగితే 2026-27లో కార్పొరేట్ ఆదాయాలు (ఎబిటా) 15-25 శాతం వరకు క్షీణించొచ్చని తెలిపింది. మరోవైపు బ్యాంకింగ్ రంగ ఆస్తుల నాణ్యత బలహీనపడి, మొండి బకాయిలు 3.5 శాతానికి చేరొచ్చని పేర్కొంది. 'పశ్చిమాసియా యుద్ధం వల్ల కలిగే ప్రకంపనల ప్రభావానికి భారత్ అతీతం కాదు. పెరిగిన ఇంధన ధరలు, సరఫరా అంతరాయాల వల్ల కలిగే ఇబ్బందులు నెలల తరబడి కొనసాగొచ్చు. ఇది గృహాలు, కార్పొరేషన్లు, బ్యాంకుల ఆర్థిక కార్యకలాపాలను కుంటుపరుస్తుంద'ని ఎస్ అండ్ పీ గ్లోబల్ రేటింగ్స్ తన నివేదికలో వివరించింది. అయితే బలమైన కార్పొరేట్ బ్యాలెన్స్ షీట్లు, మూలధనం మంచి స్థాయిలో ఉన్న బ్యాంకులు ఈ ప్రభావం నుంచి కొంత బయటపడే అవకాశం ఉందని వెల్లడించింది. సార్వభౌమ రేటింగ్‌పై తక్షణ ప్రభావం ఉండదు: స్ట్రెస్ కేసు కింద 2026లో బ్రెంట్ ముడి చమురు ధరను బ్యారెల్‌కు 130 డాలర్లుగా, 2027లో 100 డాలర్లుగా ఎస్ అండ్ పీ గ్లోబల్ రేటింగ్స్ అంచనా వేస్తోంది. బేస్ కేసులో ఈ ధరలు వరుసగా 85 డాలర్లు, 70 డాలర్లుగా ఉంటాయని తెలిపింది. ఆర్థిక స్థిరీకరణ ప్రయత్నాలకు తాత్కాలిక ఎదురుదెబ్బలు తగలవచ్చని భావిస్తున్నప్పటికీ, భారతదేశ సార్వభౌమ రేటింగ్‌పై తక్షణ ప్రభావం ఏదీ ఉండదని అంచనా వేస్తోంది. అధిక చమురు ధరలు కరెంట్ ఖాతా లోటును పెంచుతాయని తెలిపింది. బ్యారెల్‌కు 10 డాలర్ల పెరుగుదల ఈ లోటును జీడీపీలో 0.4 శాతం మేర పెంచొచ్చని తెలిపింది. సెంటిమెంటు బలహీనపడటం, పెరుగుతున్న దిగుమతుల బిల్లుల నేపథ్యంలో రూపాయి విలువ కూడా క్షీణించే అవకాశం ఉందని ఎస్ అండ్ పీ గ్లోబల్ రేటింగ్స్ నివేదికలో ప్రస్తావించింది.


## ఆటోకు వార్ దెబ్బ.. దేశీయ పరిశ్రమకు సవాళ్లేనంటున్న సియామ్

పశ్చిమాసియాను కుదిపేస్తున్న అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధంతో దేశీయ ఆటోమోటివ్ పరిశ్రమకు తీవ్ర ఇబ్బందులే ఎదురుకావచ్చని మంగళవారం భారతీయ ఆటోమొబైల్ తయారీదారుల సమాజం (సియామ్) అధ్యక్షుడు శైలేష్ చంద్ర అన్నారు. వాహనాల డిమాండ్‌పై పరోక్ష ప్రభావం ఉండొచ్చని 2025-26 ఆర్థిక సంవత్సరం ముగిసిన నేపథ్యంలో ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ అభిప్రాయపడ్డారు. 'మిడిల్ ఈస్ట్ సంక్షోభం నుంచి తలెత్తిన అనిశ్చిత పరిస్థితులను నిశితంగా గమనించాల్సిన అవసరం ఉన్నది. ప్రస్తుత భౌగోళిక, రాజకీయ పరిస్థితులను చూస్తే.. ఆటోమోటివ్ ఉత్పాదకత చిక్కుల్లో పడవచ్చు. విడిభాగాల ధరలు, ఇంధన చార్జీలు, రవాణా ఖర్చులు సమీప కాలంలో ఆటో ఇండస్ట్రీకి సవాల్‌గా మారగలవనిపిస్తున్నది' అని చెప్పారు. గల్ఫ్ వార్‌తో భారతీయ ఆటో ఇండస్ట్రీకి ముడి సరుకుల కొరత రావచ్చని శైలేష్ హెచ్చరించారు. ముఖ్యంగా పెట్రో కెమికల్స్ తయారీలో వినియోగించే ప్రొపేన్, ఇథిలీన్ సరఫరాలో సమస్యలు ఏర్పడవచ్చని, అలాగే వాహనాలకు వేసే రంగుల తయారీ కూడా చిక్కుల్లో పడవచ్చన్నారు. తద్వారా మార్కెట్‌లో వాహనాల డిమాండ్ ప్రభావితం కావచ్చని పేర్కొన్నారు. వార్‌లో అమెరికా-ఇజ్రాయెల్‌కు మద్దతిస్తున్నారని పొరుగు దేశాలపై ఇరాన్ దాడులు చేస్తున్న విషయం తెలిసిందే. దీంతో ఆయా దేశాల్లో ముడి చమురు, సహజ వాయువు ఉత్పత్తికి దాదాపుగా బ్రేకులుపడ్డాయి. అంతేగాక గల్ఫ్ దేశాల నుంచి భారత్ సహా ఇతర దేశాలకు జరిగే రవాణాలో కీలకమైన హ్పార్ముజ్



జలసంధిని ఇరాన్ ఇంచుమించుగా మూసివేయడంతో నౌకాయానం సమస్యల్లో పడింది. చుట్టూ తిరిగి రావాల్సిన పరిస్థితి నెలకొనడంతో దూరం పెరిగి రవాణా సమయం, వ్యయం మితిమీరిపోతున్నదని శైలేష్ అంటున్నారు. అలాగే షిప్పింగ్ ఇన్సూరెన్స్ ప్రీమియంలూ పెరిగిపోతున్నాయి. అంతిమంగా దిగుమతిదారులపైనే ఈ భారం పడుతుండగా.. ఇది ఆయా ఉత్పత్తుల ధరల పెరుగులకు దారితీస్తున్నది. ఈ క్రమంలోనే రాబోయే 4-5 వారాల్లో ఆయా కంపెనీలు వివిధ వాహనాల ధరల్ని పెంచే అవకాశాలూ లేకపోలేదని వ్యాఖ్యానించారు. ఇప్పటికే పలు సంస్థలు ఆయా మాడళ్ల రేట్లను పెంచిన సంగతి విదితమే. కాగా, పెరిగే పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ తదితర ఇంధన ధరలతోనూ వాహనాల అమ్మకాలు పడిపోవచ్చన్న ఆందోళన ఇండస్ట్రీ వర్గాల నుంచి వ్యక్తమవుతున్నది.

## ఇరాన్ యుద్ధం వల్ల భారత్‌లో 25 లక్షల మంది పేదరికంలోకి



పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు భారత్‌పైన మరింత ప్రభావం చూపనున్నాయి. ఈ పరిణామాల వల్ల మనదేశంలో 25 లక్షల మంది ప్రజలు పేదరికంలోకి జారిపోయే ప్రమాదం ఉందని, అలాగే మానవ అభివృద్ధి పురోగతిలో దేశం కొంత నష్టాన్ని చూడక తప్పదని ఐక్యరాజ్యసమితి అంచనాలు వెల్లడిస్తున్నాయి. 'మధ్యప్రాచ్యంలో సైనిక ఉద్రిక్తతలు: ఆసియా, పసిఫిక్ ప్రాంత మానవ అభివృద్ధిపై ప్రభావాలు' అనే శీర్షికతో ఐక్యరాజ్యసమితి డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (యూఎన్‌డీపీ) విడుదల చేసిన నివేదికలో.. ఈ యుద్ధం అధిక ఇంధనం, రవాణా, ముడిసరుకుల ఖర్చుల ద్వారా ఆసియా, పసిఫిక్ ప్రాంతమంతటా మానవాభివృద్ధిపై ఒత్తిళ్లను పెంచుతోంది. ఇది దేశంలోని ప్రజల కొనుగోలు శక్తిని, ఆహార భద్రతను తగ్గిస్తోంది. ప్రభుత్వ బడ్జెట్లపై భారం మోపడమే కాకుండా, జీవనోపాధిని బలహీనపరుస్తోందని నివేదిక పేర్కొంది. ఇరాన్ యుద్ధ పరిస్థితుల తర్వాత దేశంలో పేదరికం రేటు 23.9 శాతం నుంచి 24.2 శాతానికి పెరుగుతుందని, దీనివల్ల 24,64,698 మంది ప్రజలు పేదరికంలోకి వెళ్తారని నివేదిక తెలిపింది. సంక్షోభానికి ముందు 35,15,69,000 మంది పేదరికంలో ఉండగా, సంక్షోభం తర్వాత దేశంలో ఈ సంఖ్య సుమారుగా 35,40,33,698కి చేరుతుందని నివేదిక అంచనా వేస్తోంది. మరోవైపు, ఈ యుద్ధ ప్రభావం వల్ల ప్రపంచవ్యాప్తంగా కూడా 88 లక్షల మంది ప్రజలు పేదరికంలోకి జారిపోయే ప్రమాదంలో ఉన్నారు. పశ్చిమాసియా ఉద్రిక్తతల వల్ల ఆసియా-పసిఫిక్‌కు 299 బిలియన్ డాలర్ల(మన కరెన్సీలో రూ. 27.82 లక్షల కోట్ల) వరకు నష్టం వాటిల్లవచ్చు. చైనాలో పేదరికంలోకి జారిపోయే ప్రమాదంలో ఉన్న వారి సంఖ్య సుమారు 1,15,000 నుంచి 6,20,000కు పైగా పెరుగుతుందని నివేదిక అంచనా వేసింది.

## షాకిచ్చిన బంగారం, వెండి ధరలు




బంగారం, వెండి ధరలు మళ్లీ ఆకాశమే హద్దుగా దూసుకెళ్తున్నాయి. వరుసగా రెండో రోజు ఈ లోహాల ధరలు భారీగా పెరిగాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో ఉదయం 10 గంటలకు లైవ్ ట్రేడింగ్ లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1420 పెరిగి.. రూ.1,55,350కి చేరింది. అలాగే 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1300 పెరిగి.. రూ.1,42,400 వద్ద కొనసాగుతోంది. ఇదే సమయంలో వెండి ధర కూడా భారీగానే పెరిగింది. కిలో వెండిపై ఏకంగా రూ.10,000 పెరిగింది. ప్రస్తుతం కిలో వెండి ధర రూ.2,75,000గా ఉంది. పెరిగిన ధరలపై జీఎస్టీ, తరుగు అదనంగా ఉండనున్నాయి. కాగా.. తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరల్లో స్వల్ప మార్పులుండొచ్చు. జూన్ వరకూ ఓ వైపు పెళ్లిళ్లు, మరోవైపు ఇతర శుభకార్యాలున్న వేళ.. బంగారం, వెండి కొనుగోలు చేయాలనుకునేవారికి పెరిగిన ధరలు భారమవుతున్నాయి. ముఖ్యంగా మధ్యతరగతి వారిలో బంగారం మళ్లీ అందని ద్రాక్షవుతుందా అన్న ఆందోళన మొదలైంది.

## గోల్డ్ ఈటీఎఫ్‌లలోకి ఆరు రెట్లు పెరిగిన పెట్టుబడులు




పసిడి ధరలతో పాటు భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు సంప్రదాయ 'సురక్షిత ఆస్తి' బంగారంలో పెట్టుబడులకు ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు. గతేడాదితో పోలిస్తే 2026, మార్చి త్రైమాసికంలో గోల్డ్ ఈటీఎఫ్‌లలో పెట్టుబడులు ఏకంగా 6 రెట్లు పెరగడమే దీనికి సాక్ష్యం. ముఖ్యంగా బంగారం ధరలు ఊహించని విధంగా రికార్డు గరిష్ఠాలకు చేరడంతో చిన్న మొత్తం గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెట్ ఫండ్ల (గోల్డ్ ఈటీఎఫ్‌లు) కొనుగోళ్లు అత్యంత వేగంగా పెరిగాయి. మార్చితో ముగిసిన త్రైమాసికంలో గోల్డ్ ఈటీఎఫ్‌లలోకి మొత్తం రూ. 31,561 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఇది గతేడాది మార్చి త్రైమాసికంలో వచ్చిన రూ. 5,654 కోట్ల కంటే దాదాపు ఆరు రెట్లు అధికం. త్రైమాసిక పరంగా కూడా అంతకుముందు డిసెంబర్ త్రైమాసికంలో రూ. 23,132 కోట్ల కంటే 36 శాతం పెరిగాయని అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ (యాంఫీ) పేర్కొంది. గోల్డ్ ఈటీఎఫ్‌లలోకి పెట్టుబడులు పెరగడంతో గోల్డ్ ఫండ్ల ఆస్తులు గతేడాది రూ. 58,888 కోట్ల నుంచి మూడు రెట్లు పెరిగి రూ. 1.71 లక్షల కోట్లకు చేరింది.

## పశ్చిమాసియా శాంతి, స్థిరత్వానికి నాలుగు సూత్రాలను సూచించిన జిన్‌పింగ్

పశ్చిమాసియాలో శాంతి కోసం చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ నాలుగు సూత్రాల రోడ్ మ్యాప్‌ను ప్రతిపాదించినట్లు చైనా అధికారిక మీడియా జిన్హువా నివేదించింది. పాకిస్తాన్ మధ్యవర్తిత్వం విఫలమైన తర్వాత చైనా నుంచి ఈ ప్రతిపాదన వచ్చింది. యుఎఇ రాజు చైనా పర్యటన సమయంలో జిన్‌పింగ్ ఈ ప్రతిపాదన చేశారు. మంగళవారం అబుదాబి యువరాజు షేక్ ఖలీద్ బిన్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌తో సమావేశమై నాలుగు సూత్రాల రోడ్‌మ్యాప్‌ను ప్రతిపాదించినట్లు చైనా మీడియా పేర్కొంది. ప్రాంతీయ శాంతియుత సహజీవనం, జాతీయ సార్వభౌమాధికారాన్ని గౌరవించడం, అభివృద్ధి-భద్రత సమన్వయం, అంతర్జాతీయ నియమాల ఆధారిత వ్యవస్థను పరిరక్షించడం వంటి నాలుగు సూత్రాలను జిన్‌పింగ్ ప్రతిపాదించారు. 'అంతర్జా తీయ చట్టబద్ధమైన పాలన అధికారాన్ని మనం కాపాడాలి. మనకు అనుకూలంగా ఉన్నప్పుడు దాన్ని వాడుకోవడం, అనుకూలంగా లేనప్పుడు వదిలేయడం కుదరదు. అలాగే, ప్రపంచం తిరిగి అరాచక పాలనలోకి జారిపోవడానికి మనం అనుమతించలేము' అని జిన్‌పింగ్ స్పష్టం చేశారు. అమెరికా, ఇరాన్‌ల మధ్య చర్చలు, పాకిస్తాన్ మధ్యవర్తిత్వం విఫలమైన తర్వాత, జిన్‌పింగ్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. మరోవైపు, వచ్చే నెలలో డొనాల్డ్ ట్రంప్ చైనా పర్యటనకు వెళ్లబోతున్నారు. ఈ నేపథ్యంలో జిన్‌పింగ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## నైజీరియాలో విషాదం

నైజీరియాలో ఘోర విషాదం చోటుచేసుకుంది. ఈశాన్య ప్రాంతంలోని యోబే రాష్ట్రంలో ఉగ్రవాదుల స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుని సైన్యం జరిపిన వైమానిక దాడి మిస్ఫైర్ అయి వారపు సంతపై ఆ బాంబులు పడటంతో 100 మందికి పైగా గ్రామస్థులు ప్రాణాలు కోల్పోయారు. జిలి గ్రామంలో సంత జరుగుతున్న సమయంలో ఈ దుర్ఘటన జరిగింది. ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ప్రకారం, ఈ దాడిలో కనీసం 100 మందికి పైగా మరణించగా, రాయిటర్స్ నివేదికల ప్రకారం సంఖ్య 200 దాటింది.. మృతుల్లో మహిళలు, పిల్లలు ఎక్కువగా ఉన్నట్లు సమాచారం. నైజీరియా వైమానిక దళం తమ లక్ష్యం ఉగ్రవాదుల స్థావరం, లాజిస్టిక్స్ కేంద్రాలే నని, "ఖచ్చితమైన దాడి" జరిపినట్లు పేర్కొంది. అయితే, ఈ ఘటనపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దేశ మాజీ ఉపాధ్యక్షుడు అటికు అబుబకర్ ఈ దాడిని ఖండిస్తూ, ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈశాన్య నైజీరియాలో బోకో హరామ్, ఐఎస్ డబ్ల్యూఏపీ వంటి ఉగ్రవాద చర్యలు గ్రూపుల పై సైన్యం కొనసాగుతున్న నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకుంది. 2017 నుంచి సైన్యం చేసిన దాడుల్లో జరిగిన పొరపాట్ల కారణంగా వందలాది పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లు అసోసియేటెడ్ ప్రెస్ అంచనా వేసింది.

# ఎడిటోరియల్

## నవయుగ వైతాళికుడు వీరేశలింగం

తెలుగులో తొలి నవల రచనకు నాంది పలికిన గొప్ప కవి ఆయన. మొదటి స్వీయ చరిత్ర రాసిన మహోన్నత వ్యక్తి ఆయనే. తెలుగులో తొలి ప్రహసనం వ్రాసింది కూడా ఆయనే. మొట్ట మొదటి వితంతు వివాహం జరిపించిన గొప్పతనం ఆయనదే. ఆయనే నవయుగ వైతాళికుడిగా ప్రఖ్యాత గాంచిన కందుకూరి వీరేశలింగం పంతులు. బాల్యవివాహాల రద్దుకోసం ఉద్యమించిన మహోన్నతుడు, గొప్ప సంఘ సంస్కర్త. మూఢ నమ్మకాలపై యుద్ధం ప్రకటించిన బహుముఖ ప్రజ్ఞాశాలి కందుకూరి వీరేశలింగం పంతులు 1848 ఏప్రిల్ 16 రాజమండ్రిలో జన్మించారు. బ్రిటిష్ హయాంలో బాల్య వివాహాలను నిరసిస్తూ ఆయన పెద్ద ఎత్తున ఉద్యమమే నిర్వహించారు. దీంతోపాటు అనేక సంఘ సంస్కరణలకు పాటు పడ్డారు. సామాజిక దురాచారాల నిర్మూలన కోసం నిరుప మానంగా కృషి చేశారు. ఆధునికాంధ్ర సమాజ పితామహుడిగా కీర్తి గడించిన కందుకూరి, బాల్య వివాహాలు రద్దు కోసం ఉద్యమిస్తూనే .. వితంతు వివాహలు జరిపించాలని కోరేవారు. దేశంలో మొదటి వితంతు వివాహం జరిపింది ఆయనే. సాహితీ వ్యాసంగంలోనూ విశేషంగా కృషిచేశారు కందుకూరి వీరేశలింగం పంతులు. బహుముఖ ప్రజాశాలి అయిన కందుకూరి. మొట్టమొదటి సహవిద్యా పాఠశాలను కూడా ప్రారంభించారు. తెలుగులో తొలి నవల వ్రాసింది. మొదటి స్వీయ చరిత్ర రాసింది కూడా ఆయనే. అంతేగాక తొలి ప్రహసనం కూడా కందుకూరి చేతినుంచి జాలువారింది. కందుకూరి జయంతిని నాటకరంగ దినోత్సవంగా జరుపుకుంటారు. జాతికి నవయుగ వైతాళికుడు, సంఘ సంస్కర్త, మన తెలుగు జాతి గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి . సంఘ సంస్కరణకు, సామాజిక దురాచారాల నిర్మూలనకు,తెలుగు సాహితీ వ్యాసంగంలోనూ నిరుపమానమైన కృషి చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి. యుగకర్త గా, హేతువాదిగా ప్రసిద్ధి పొందిన ఆయనకు గద్య తిక్కన అనే బిరుదు ఉంది. ఒక వ్యక్తిగా, సంఘసంస్కర్తగా, రచయితగా అనేక విషయాలలో ఆంధ్రులకు ఆయన ఆద్యుడు, ఆరాధ్యుడు. తెలుగు కవుల జీవిత చరిత్ర రాసిన మొదటి వ్యక్తి. విజ్ఞాన శాస్త్ర గ్రంథాలను తెలుగులోకి అనువదించిన తొలి తెలుగు రచయిత. ఆంధ్ర దేశంలో బ్రహ్మ సమాజం స్థాపకులు. యువజన సంఘాల స్థాపన కూడా ఆయనతోనే మొదలయింది. సమాజ సేవ కొరకు హితకారిణి అనే ధర్మ సంస్థను స్థాపించి, తన యావదాస్తిని దానికి ఇచ్చేశారు. 25 సంవత్సరాల పాటు రాజమండ్రిలో తెలుగు పండితుడిగా పనిచేసి, మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో తెలుగు పండితుడిగా ఐదేళ్ళు పని చేసారు. తాము నమ్మిన సత్యాన్ని, సిద్ధాంతాన్ని తు.చ. తప్పకుండా పాటించిన ఆదర్శ వ్యక్తి. యుగకర్త గా ప్రసిద్ధి పొందిన ఆయనకు గద్య తిక్కన అనే బిరుదు ఉంది. ఆంధ్ర సమాజాన్ని సంస్కరణాల బాట పట్టించిన సంస్కర్త, వీరేశలింగం. ఆయన చేసిన ఇతర సంస్కరణా కార్యక్రమాలొక ఎత్తు, వితంతు పునర్వివాహాలొక ఎత్తు. అప్పటి సమాజంలో బాల్యంలోనే ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు చేసేవారు. కాపురాలకు పోకముందే భర్తలు చనిపోయి, వితంతువులై, అనేక కష్టనష్టాలు ఎదుర్కొనే వారు. దీనిని రూపుమాపేందుకు వితంతు పునర్వివాహాలు జరిపించాలని విస్తృత ప్రచారం చేసారు. వీరేశలింగం హేతువాది. ఆయన జీవితం సంఘసంస్కరణ, సాహిత్య కృషి రెండింటితో పెనవేసుకు పోయింది. ప్రభుత్వంలోని అవినీతిని ఏవగించుకుని ప్రభుత్వ ఉద్యోగ ప్రయత్నాన్ని, అబద్ధాలు ఆడక తప్పదని న్యాయవాద వృత్తిని వదులుకున్న వ్యక్తి అటువంటి దురాచారాలపై ధ్వజమెత్తి, తన సంస్కరణా భిలాషను నిరూపించుకున్నారు. ఉన్నత విద్యానంతరం వీరేశలింగం అధ్యాపక వృత్తిని చేపట్టారు. రాజమండ్రి, కోరంగి, ధవళేశ్వరం, మద్రాసులలోని పాఠశాలల్లో పని చేశారు. అధ్యాపకుడిగా పనిచేస్తుండడంతో 'పంతులు'గారని, వీరేశలింగం పంతులుగారని ప్రాచుర్యం పొందారు. సామాజిక రుగ్మతలను రూపుమాపడానికి 1876లో ఉపాధ్యావృత్తి నుండి జర్నలిస్టుగా మారి 'వివేకవర్ధిని' అనే మాసపత్రికను ప్రారంభించారు. మొదట ఈ పత్రిక మద్రాసు నుండి వచ్చేది. తర్వాత కొంతమంది స్నేహితులతో కలిసి, రాజమండ్రి లోనే సొంత ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటు చేసుకుని అక్కడి నుంచి పత్రికను నిర్వహించారు.ఆ రోజుల్లోనే లంచగొండితనం, మూఢ నమ్మకాలు, బాల్య వివాహాలు? ఇలా ఎన్నో అన్యాయాలు సమాజంలో జరుగుతుండేవి. వాటిపైకి తన పత్రిక 'వివేకవర్ధిని'ని ఆయన ఎక్కుపెట్టారు. ఉపన్యాసాలకే పరిమితం కాకుండా ప్రత్యక్షంగా, ఆచరణాత్మకంగా సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. తొలి వితంతు పునర్వివాహాన్ని 11 డిసెంబర్ 1881న తన ఇంట్లోనే జరిపించారు. నవల, వ్యాసం, ఉపన్యాసం, విమర్శ వంటి ప్రక్రియలకు ఆద్యులు. తెలుగులో వచ్చిన తొలి సాంఘిక నవల 'రాజశేఖర చరిత్ర' (1878) పంతులు గారు రాసిందే. సంఘసేవలో వీరేశలింగం ఎంత కృషి చేసారో, సాహిత్యం లోనూ అంతే కృషి జరిపారు. చదువుకునే రోజుల్లోనే రెండు శతకాలు రాసాడు. పత్రికలకు వ్యాసాలు రాస్తూ ఉండేవారు. వివేకవర్ధనిలో సులభశైలిలో రచనలు చేసేవారు. వ్యావహారిక భాషలో రచనలు చేసిన ప్రథమ రచయితలలో ఆయన ఒకరు. తెలుగు, సంస్కృతం, ఇంగ్లీషు భాషల్లో అద్వితీయ ప్రతిభ కలవారు కందుకూరి. ఆయన 130కి పైగా గ్రంథాలు రాసాడు. అన్ని గ్రంథాలు రాసిన వారు తెలుగులో అరుదు. సాంఘిక దురాచారాలను సంభాషణాత్మకంగా, వినోదాత్మకంగా విమర్శించే ప్రహసనాల వంటి ప్రయోగానికి వీరేశలింగమే ఆద్యుడు.ఆంధ్ర సమాజాన్ని సంస్కరణల బాట పట్టించిన సంస్కర్త, వీరేశలింగం 1919 మే 27 న మరణించారు. వీరేశలింగం గొప్ప సంస్కర్తే కాదు, గొప్ప కవి, రచయిత. తెలుగు సాహిత్యంలో ఆయన స్పృశించని సాహితీ ప్రక్రియ లేదు. ఆయన రచనలు, కవిత్వాల్లో కూడా అభ్యుదయ భావాలు నిండి ఉండేవి. తెలుగు సాహిత్యంలో ఆయనకు సమున్నతమైన స్థానం ఉంది. నవలలు, కథలు, వ్యాసాలు అన్ని రకాల సాహితీ ప్రక్రియల్లో వీరేశలింగం గారు తన దైన ముద్ర వేశారు. తెలుగు సాహిత్యం ఉన్నంత వరకూ వీరేశలింగం ఉంటారు. సంస్కరణోద్యమం ఉన్నంత వరకూ ఆయన పేరు చిరస్థాయిలో నిలుస్తుంది. ఆయన వ్యక్తి కాదు,గొప్ప వ్యవస్థ అనేది నూటికి నూరుపాళ్లు నిజం.

# రెండు కివీలు మలబద్ధకానికి చెక్!



మలబద్ధకం నుంచి విముక్తి పొందాలంటే కివీ పండే మేలని పరిశోధనలు చెబుతున్నాయి. ప్రతిరోజూ ఉదయం రెండు కివీ పండ్లు తీసుకుంటే కడుపు క్లీన్ అవ్వడమే కాదు.. మీ రోగనిరోధక శక్తి కూడా బుల్లెట్ వేగంతో పెరుగుతుంది. నేటి ఉరుకుల పరుగుల జీవితం, మారిన ఆహారపు అలవాట్ల వల్ల మలబద్ధకం, గ్యాస్ వంటి జీర్ణ సమస్యలు ఇంటింటికీ సాధారణమైపోయాయి. ఈ సమస్యల నుండి ఉపశమనం పొందడానికి చాలామంది రకరకాల మందులు వాడుతుంటారు. అయితే వీటన్నింటికంటే ప్రతిరోజూ రెండు కివీ పండ్లు తినడం వల్ల అద్భుతమైన ఫలితాలు ఉంటాయని తాజా వైద్య పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. సుమారు 184 మందిపై నిర్వహించిన ఒక అధ్యయనంలో ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. పరిశోధకులు వీరిని రెండు బృందాలుగా విభజించి, ఒక బృందానికి ప్రతిరోజూ రెండు కివీ పండ్లు, మరో బృందానికి ఇసబ్గోల్ లేదా సైలియం పొట్టు ఇచ్చారు. నాలుగు వారాల తర్వాత చూస్తే.. కివీ పండ్లు తిన్నవారిలో జీర్ణక్రియ మెరుగుపడటమే కాకుండా, కడుపునొప్పి, ఒత్తిడి వంటి సమస్యలు గణనీయంగా తగ్గినట్లు గుర్తించారు. కివీ పండులో ఉండే యాక్టినిడిన్ అనే ఎంజైమ్, అధిక ఫైబర్ కంటెంట్ ఆహారాన్ని త్వరగా జీర్ణం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇందులో ఉండే కరిగే ప్రీబయోటిక్ ఫైబర్ ప్రేగులలోని మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు దోహదపడి, కడుపును ఆరోగ్యంగా ఉంచుతుంది. కేవలం జీర్ణక్రియకే కాదు, కివీ పండు రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా మేటి. కివీలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది జలుబు, దగ్గు వంటి అంటువ్యాధుల నుండి రక్షణ ఇస్తుంది. రోజూ రెండు గోల్డెన్ కివీ పండ్లు తినే వృద్ధులలో గొంతు నొప్పి, ముక్కు దిబ్బడ వంటి సమస్యలు తక్కువగా ఉంటాయని, ఒకవేళ అనారోగ్యం సోకినా వారు చాలా వేగంగా కోలుకుంటారని అధ్యయనం తేల్చింది. ఇందులో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది.బరువు నియంత్రణ: తక్కువ కేలరీలు, ఎక్కువ ఫైబర్ ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచి ఎంపిక.కంటి చూపు: కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ల్యూటిన్, జీక్సాంథిన్ వంటి మూలకాలు కివీలో ఉన్నాయి. చర్మ సౌందర్యం: యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని కాంతివంతంగా మార్చుతాయి. కివీలో ఎన్ని ప్రయోజనాలు ఉన్నా, కొందరికి ఇది అలెర్జీని కలిగించవచ్చు. నోరు వాపు లేదా దురద వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. మొదట్లో తక్కువ పరిమాణంలో తింటూ మీ శరీరానికి ఇది పడుతుందో లేదో చూసుకోవడం మంచిది.

# ఏబీసీ జ్యూస్ తాగితే ఏమవుతుంది?




ఆపిల్, బీట్‌రూట్, క్యారెట్‌ల కలయికతో కూడిన ఆరోగ్యకరమైన శక్తివంతమైన పానీయం.. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ముఖ్యంగా పిల్లలకు కంటి చూపు మెరుగుదల, రోగనిరోధక శక్తి పెంపొందించడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ మూడు పదార్థాలు యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉంటాయి. వేసవిలో శరీర ఉష్ణోగ్రతను తగ్గించి, కూలింగ్ డ్రింక్‌గా అద్భుతంగా పనిచేస్తుంది.ప్రస్తుత కాలంలో ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు మంచి ఆహారాన్ని తీసుకోవడం.. ఉత్తమమైన జీవనశైలిని అనుసరించడం చాలా మంచిది.. అయితే, ఎండాకాలంలో బాడీని కూల్ గా ఉంచుకునేందుకు మంచి పానీయాలను, ఆహారాలను తీసుకోవాలి.. దీనివల్ల శరీరానికి పోషకాలు, శక్తి లభించడంతోపాటు.. ఆరోగ్యంగా ఉండవచ్చు.. వేసవి తాపం నుంచి బయటపడొచ్చు.. అలా మేలు చేసే పానీయాల్లో ఏబీసీ జ్యూస్ ఒకటి.. యాపిల్, బీట్‌రూట్, క్యారెట్‌ల కలయికతో తయారైన అత్యంత పోషకమైన పానీయం.. ఆరోగ్యాన్ని కాపాడేందుకు .. పలు సమస్యల నివారణకు సహాయపడుతుంది.. దీనిలోని పోషకాలు.. చర్మాన్ని కాంతివంతం చేయడంతోపాటు.. రోగనిరోధక శక్తిని పెంచుతాయి.. ఇంకా ఈ జ్యూస్ శరీరాన్ని డిటాక్స్ చేసి.. బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఈ జ్యూస్ ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల ఎక్కువ ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు సూచిస్తున్నారు. నిపుణుల ప్రకారం.. ఏబీసీ డ్రింక్, కంటి చూపును మెరుగుపరిచే, శరీర ఉష్ణోగ్రతను తగ్గించే, రోగనిరోధక శక్తిని పెంచే ఒక అద్భుతమైన ఆరోగ్య పానీయం. యాపిల్, బీట్‌రూట్, క్యారెట్.. ఈ మూడు పదార్థాలు యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉంటాయి. పిల్లలకు బీట్‌రూట్ లేదా క్యారెట్ జ్యూస్‌లు విడిగా ఇవ్వడం కష్టమైనప్పుడు.. ఈ ఏబీసీ డ్రింక్ వారికి ఆకర్షణీయంగా ఉండి, మంచి ఆహారాన్ని అందించడంలో సహాయపడుతుంది. జ్యూస్‌ను గ్లాస్‌లో పోసుకున్న తర్వాత, డయాబెటిస్ సమస్య ఉన్నవారు 1 నుండి 1.5 స్పూన్ల తేనెను కలుపుకోవచ్చు. సాధారణ వ్యక్తులు 3 నుండి 4 స్పూన్ల తేనెను ఉపయోగించుకోవచ్చు. రుచి కోసం అవసరమైతే కొద్దిగా నిమ్మరసం కలుపుకోవచ్చు, లేదా నిమ్మరసం లేకుండానే తీసుకోవచ్చు. ఈ జ్యూస్ రుచికరంగా ఉండటంతో పాటు ఎన్నో పోషకాలను అందిస్తుంది. బీట్‌రూట్, క్యారెట్‌లను సాధారణంగా కూరగాయల జ్యూస్‌లలో తీసుకుంటూ ఉంటారు.. వాటికి ఆపిల్‌ను జోడించడం ద్వారా వేసవిలో చక్కటి కూలింగ్ డ్రింక్‌గా మారుతుంది. ఇది ఏ వయసు వారికైనా సులువుగా తాగగలిగే పానీయం.

# మిల్లెట్స్.. ఆరోగ్యానికి మంచివే..కానీ



జొన్నలు, రాగులు వంటి మిల్లెట్లు శరీరానికి అవసరమైన శక్తిని అందించడమే కాకుండా వేసవిలో ఎదురయ్యే అలసటను దూరం చేస్తాయి. ఇవి తక్కువ నీటితో పండే పంటలు కావడంతో పర్యావరణానికి మేలు చేయడమే కాకుండా, మన శరీరానికి అవసరమైన మాక్రో, మైక్రో పోషకాలను సమృద్ధిగా అందిస్తాయి. ఎండాకాలం తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో శరీర అంతర్గత ఉష్ణోగ్రతను నియంత్రించుకోవడం అత్యంత అవసరంగా మారింది. బయట నమోదవుతున్న రికార్డు స్థాయి వేడిని తట్టుకోవాలంటే కేవలం నీళ్లు తాగడం మాత్రమే సరిపోదు, మనం తీసుకునే ఆహారంలో కూడా కీలక మార్పులు చేయాలి. ముఖ్యంగా భారతీయ వేసవి కాలాల్లో శరీరంపై పడే ప్రభావాన్ని తగ్గించడానికి ప్రాచీన కాలం నుండి మన పూర్వీకులు అనుసరిస్తున్న చిరుధాన్యాల వినియోగం ఇప్పుడు మళ్లీ ప్రాధాన్యతను సంతరించుకుంది. సాధారణంగా రాగులు గాఢ రంగులో ఉండటం వల్ల ఇవి వేడి చేస్తాయని చాలామంది పొరపడుతుంటారు. కానీ వాస్తవానికి రాగి శరీరానికి అత్యంత చల్లదనాన్ని ఇచ్చే ధాన్యం. ఇందులో కాల్షియం, ఐరన్ సమృద్ధిగా ఉండటం వల్ల వేసవిలో వచ్చే నీరసాన్ని తగ్గిస్తుంది. దీనిని అంబలి లేదా మాల్ట్ రూపంలో తీసుకోవడం వల్ల తక్షణ శక్తి లభిస్తుంది. అలాగే జొన్నలు కూడా వేసవికి ఎంతో అనుకూలమైనవి. ఇవి శరీర ఉష్ణోగ్రతను పెంచవు. జొన్నల్లో ఉండే పొటాషియం, ఫాస్పరస్ చెమట ద్వారా మనం కోల్పోయే ఎలక్ట్రోలైట్‌లను భర్తీ చేస్తాయి. జొన్న రొట్టెలను పెరుగు లేదా కీరదోస రైతాతో కలిపి తీసుకుంటే శరీరానికి మరింత చల్లదనం కలుగుతుంది.
ఊదలు తక్కువ కేలరీలతో ఉండి సులభంగా జీర్ణమవుతాయి. ఇవి నీటిని నిల్వ చేసే సామర్థ్యం కలిగి ఉండటం వల్ల డీహైడ్రేషన్ నుండి కాపాడతాయి. వేసవిలో తేలికపాటి ఖిచ్డీ లేదా కూరగాయల పులావ్ రూపంలో వీటిని తీసుకోవచ్చు. అలాగే కొర్రలు ఫైబర్ అధికంగా కలిగి ఉండి రోజంతా శక్తిని సమంగా అందిస్తాయి. కోడో మిల్లెట్ కూడా వేసవికి అనువైన ఆహారం, దీనితో పెరుగన్నం తయారు చేసుకుంటే శరీరానికి ఎంతో మేలు జరుగుతుంది. అయితే సజ్జలు శరీరంలో వేడిని పెంచే గుణం కలిగి ఉంటాయి కాబట్టి వీటిని వేసవిలో తగ్గించి, శీతాకాలంలో తీసుకోవడం ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు. మిల్లెట్లను వండే ముందు కనీసం 6 నుండి 8 గంటల పాటు నానబెట్టడం తప్పనిసరి. ఇలా చేయడం వల్ల అందులోని ఫైటిక్ యాసిడ్ తగ్గి పోషకాలు శరీరానికి బాగా అందుతాయి. ఫెర్మెంటేషన్
ప్రక్రియ ద్వారా అంబలి వంటి వంటకాలు తయారు చేయడం వల్ల జీర్ణక్రియకు ఉపయోగపడే ప్రోబయోటిక్స్ లభిస్తాయి. మిల్లెట్లలో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల వీటిని తీసుకునేటప్పుడు తగినంత నీరు తాగడం చాలా ముఖ్యం. రోజుకు కనీసం 3 లీటర్ల నీరు తీసుకోవడం ద్వారా కడుపు ఉబ్బరం వంటి సమస్యలను నివారించవచ్చు. సరైన పద్ధతిలో చిరుధాన్యాలను ఆహారంలో భాగం చేసుకుంటే వేసవి వేడిని సులభంగా తట్టుకోవచ్చు.

# కోహ్లీ క్లాస్ ఇన్నింగ్స్... ఆర్సీబీకి మరో గెలుపు

**లక్నోపై 5 వికెట్ల తేడాతో ఆర్సీబీ ఘన విజయం**

**నాలుగు వికెట్లతో చెలరేగిన యువ బౌలర్ రసిఖ్ సలామ్ దార్**

**146 పరుగులకే కుప్పకూలిన లక్నో సూపర్ జెయింట్స్**

**49 పరుగులతో రాణించిన విరాట్ కోహ్లీ**

**15.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించిన బెంగళూరు**



ఐపీఎల్ 2026లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తోంది. సొంత మైదానం చిన్నస్వామి స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జీ) జట్టుపై 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. బౌలర్లు సమష్టిగా రాణించి లక్నోను తక్కువ స్కోరుకే కట్టడి చేయగా, బ్యాటర్లు సమర్థంగా లక్ష్యాన్ని ఛేదించారు.టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ఆర్సీబీకి బౌలర్లు శుభారంభం ఇచ్చారు. క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ లక్నో బ్యాటింగ్ లైనప్‌పై ఒత్తిడి పెంచారు. ఫలితంగా లక్నో జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ జట్టులో మిచెల్ మార్ష్ (40), ఆయుష్ బదోని (38), ముకుల్ చౌదరి (39) మినహా మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. ఆర్సీబీ బౌలర్లలో యువ పేసర్ రసిఖ్ సలామ్ దార్ 24 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టి లక్నో పతనాన్ని శాసించాడు. భువనేశ్వర్ కుమార్ 3 వికెట్లతో రాణించాడు.

అనంతరం 147 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్సీబీకి విరాట్ కోహ్లీ (34 బంతుల్లో 49) గట్టి పునాది వేశాడు. కేవలం ఒక్క పరుగుతో అర్ధశతకం చేజార్చుకున్నప్పటికీ, జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఆ తర్వాత కెప్టెన్ రజత్ పటిదార్ (13 బంతుల్లో 27), జితేశ్ శర్మ (9 బంతుల్లో 23) మెరుపు ఇన్నింగ్స్‌లతో విరుచుకుపడటంతో ఆర్సీబీ 15.1 ఓవర్లలోనే 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని పూర్తి చేసింది. లక్నో బౌలర్లలో ప్రిన్స్ యాదవ్ 3, అవేష్ ఖాన్ 2 వికెట్లు తీశారు.

# వారెవ్వా వైశాలి..

## భారత అమ్మాయిదే క్యాండిడేట్స్ టోర్నీ

**పాఫోస్ (సైప్రస్)**



క్యాండిడేట్స్ చెస్ టోర్నీ ఆరంభానికి ముందు ఆ అమ్మాయిపై అసలు అంచనాలే లేవు.. అంతా ఓపెన్ విభాగంలో ప్రజ్ఞానంద గెలుపుపై ఆశలు పెంచుకున్నారు.. మహిళల విభాగంలో కోనేరు హంపిపై నమ్మకం పెట్టుకున్నారు.. ప్రపంచకప్ విజేత దివ్య దేశ్‌ముఖ్ మరో సంచలనం సృష్టిస్తుందా అని ఎదురుచూశారు..! యుద్ధ వాతావరణం నేపథ్యంలో హంపి టోర్నీకే దూరమవగా.. ఫేవరెట్‌లలో ఒకడిగా బరిలో దిగిన ప్రజ్ఞా అంచనాలు అందుకోవడంలో ఘోరంగా విఫలమయ్యాడు.. దివ్య కూడా ఓటమి బాటలో నడిచింది.. కానీ ఎవరూ ఊహించని విధంగా చెన్నై కెరటం వైశాలి చరిత్ర సృష్టించింది. క్యాండిడేట్స్ టోర్నీ గెలిచిన భారత తొలి క్రీడాకారిణిగా రికార్డు సాధించింది. బుధవారం ఆఖరిదైన 14వ రౌండ్లో తమిళమ్మాయి వైశాలి.. కేథరినా లాగ్నో (రష్యా)తో గేమ్‌లో అద్భుత విజయాన్నందుకుని టైటిల్ ఎగరేసుకుపోయింది. 8.5 పాయింట్లతో ఆమె అగ్రస్థానంలో నిలిచింది. టైటిల్ గెలవాలంటే ఆఖరి రౌండ్లో తప్పక నెగ్గాల్సిన గేమ్‌లో ఒత్తిడిలోనూ అద్భుతంగా రాణించింది. ఆరంభంలోనే బోర్డుపై పట్టు సాధించిన వైశాలి.. ఏ దశలోనూ ప్రత్యర్థికి పుంజుకునే అవకాశమే ఇవ్వలేదు. ఈ రౌండ్‌కు ముందు వైశాలి, బిబిసారా (కజకిస్థాన్) 7.5 పాయింట్లతో సమానంగా ఉన్నారు. అయితే దివ్య దేశ్‌ముఖ్.. బిబిసారాతో గేమ్‌ను డ్రా చేసుకోవడంతో వైశాలికి మార్గం సుగమమైంది. విజయం సాధిస్తే చాలు విజేతగా నిలిచే అద్భుతావకాశం ఆమె ముంగిట నిలవగా.. కేథరినాపై గెలుపుతో వైశాలి రికార్డు విజయాన్ని నమోదు చేసింది. ఈ టోర్నీలో వైశాలి రెండు మ్యాచ్‌ల్లో మాత్రమే ఓడింది. ఆ రెండుసార్లు ప్రత్యర్థి జు జినర్ (చైనా) కావడం గమనార్హం. ఈ ఏడాది ఆఖర్లో జరగబోయే మహిళల ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో వైశాలి.. జు వెన్‌జున్ (చైనా)తో తలపడుతుంది. మరోవైపు ఓపెన్ విభాగంలో ఇప్పటికే టైటిల్ ఖాయం చేసుకున్న జవోకిర్ సిందరోవ్ (ఉజ్బెకిస్థాన్) ఆఖరిదైన 14వ రౌండ్లో వీ యి (చైనా)తో గేమ్‌ను డ్రా చేసుకున్నాడు. 10 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచి టోర్నీని ముగించాడు. భారత గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద.. హికారు నకముర (అమెరికా)తో పాయింట్ పంచుకున్నాడు. ఖాతాలో 6 పాయింట్లతో.. మతియాస్ బ్లూబమ్ (జర్మనీ)తో ఉమ్మడిగా ఆరో స్థానంలో నిలిచాడు.

# ఎన్టీఆర్ తో ఆ సినిమా చేద్దామనుకున్నా.. కానీ?



టాలీవుడ్‌లో తాజాగా విడుదలైన ఉస్తాద్ భగత్‌సింగ్ సినిమా చుట్టూ పలు ఆసక్తికర చర్చలు నడుస్తున్నాయి. ముఖ్యంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఎంట్రీ సీన్ సోషల్ మీడియాలో పెద్ద చర్చనీయాంశంగా మారింది. సినిమాలో ఆయన మొదట జీప్ నుంచి దిగడం, తర్వాత మళ్లీ జీప్ నుంచి జంప్ చేస్తూ దిగడం చూసిన నెటిజన్స్ ఇదేం లాజిక్ అంటూ ట్రోల్స్ చేశారు. ఈ సీన్‌పై మీమ్స్ కూడా విపరీతంగా వైరల్ అయ్యాయి.

**పవన్ ఎంట్రీ సినిమాటిక్ లిబర్టీనే అని క్లారిటీ**

ఈ విమర్శలపై డైరెక్టర్ హరీష్ శంకర్ స్పందిస్తూ తన స్టైల్‌ను క్లారిటీ చ్చారు. కొన్ని సందర్భాల్లో లాజిక్ కంటే విజువల్ ఫీల్ ముఖ్యమని, తనకు నచ్చిన షాట్స్‌ను సినిమాలో ఉంచుతానంటూ క్లారిటీ ఇచ్చారు. ఆ రెండింటిలో ఒక షాట్ ను తానే తీశానని, మరొకటి ఫైట్ మాస్టర్ తీసారని, రెండూ బాగుండటంతో ఫైనల్ కట్‌లో పెట్టినట్టు తెలిపారు. ఇది పూర్తిగా సినిమాటిక్ లిబర్టీ అని ఆయన చెప్పడం గమనార్హం. మాస్ ఆడియన్స్‌ను ఆకట్టుకోవడానికి ఇలాంటి ఎలిమెంట్స్ అవసరమని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

**ఎన్నో ఏళ్లవుతున్నా చేసింది 9 సినిమాలే!**

ఇక హరీష్ శంకర్ కెరీర్ విషయానికి వస్తే, ఆయన ఇండస్ట్రీకి వచ్చి ఎన్నో సంవత్సరాలు అవుతున్నా ఆయన చేసిన సినిమాలు మాత్రం చాలా తక్కువ. ఇప్పటివరకు కేవలం 9 సినిమాలే తెరకెక్కించానని, దాదాపు 10 ప్రాజెక్టులు మధ్యలోనే ఆగిపోయాయని ఆయన వెల్లడించారు. ఆ సినిమాలపై వర్క్ చేసినప్పటికీ అవి పట్టాలెక్కకపోవడానికి వివిధ కారణాలు ఉన్నాయని చెప్పారు. ఈ సందర్భంగా హరీష్ శంకర్ ఓ ఇంట్రెస్టింగ్ విషయాన్ని వెల్లడించారు. యంగ్ టైగర్ ఎన్టీఆర్ తో ఎంఎల్ఏ అనే ప్రాజెక్ట్ చేయాలని ప్లాన్ చేసినట్టు హరీష్ వెల్లడించారు. అయితే ఆ ప్రాజెక్ట్ అనుకోని కారణాలతో ఆగిపోయిందని చెప్పారు. గతంలో వారిద్దరూ చేసిన రామయ్యా వస్తావయ్యా ఫ్లాప్ అవగా, తర్వాత తారక్ ఛాన్స్ ఇస్తే తనకు హిట్ ఇవ్వాలని కోరిక ఉన్నట్టు హరీష్ పలుమార్లు తెలిపిన విషయం తెలిసిందే. అయితే ఈ కాంబినేషన్ అప్పుడే మెటీరియలైజ్ కాలేకపోయినా, ఫ్యూచర్‌లో వీరిద్దరూ కలిసి పనిచేస్తే ఎలా ఉంటుందో అనే ఆసక్తి ఫ్యాన్స్‌లో ఇంకా ఉంది.

**ఇకపై గ్యాప్ ఇవ్వను**

ఇకపై వరుస పెట్టి సినిమాలు చేస్తానని, సినిమాల విషయంలో ఎలాంటి ఆలస్యం చేయనని, ఆల్రెడీ తన వద్ద చాలానే కథలు సిద్ధంగా ఉన్నాయని, ఇకపై గ్యాప్ లేకుండా వరుసగా సినిమాలు చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు తెలిపారు. ఈ ప్రకటనతో ఆయన నెక్స్ట్ ప్రాజెక్ట్స్‌పై హైప్ పెరిగింది. అంతేకాదు, ఆయన వ్యక్తిగతంగా చెప్పిన మాటలు కూడా ఆకట్టుకుంటున్నాయి. మనమంతా మూవీ లవర్స్ అని, ఏ సినిమా హిట్ అయినా సంతోషమేనని, ఉస్తాద్ భగత్‌సింగ్ తో పాటూ రిలీజైన ధురంధర్2 బ్లాక్ బస్టర్ టాక్ ను తెచ్చుకోవడం సంతోషంగా ఉందని ఆయన చెప్పారు.



ప్రియాంక జవాల్కర్ గోల్డెన్ అవర్ గ్లామ్ లుక్‌లో మెరిసింది

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com